www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 167 గురువారం, మార్చి 12, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి

- తెలంగాణ రూపురేఖలు మార్చేలా రవాణా, వైద్యరంగం అభివృద్ధి
- 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రవాణా వ్యవస్థ
- హైదరాబాద్ నుంచి రోడ్డు కనెక్టివిటీ పెంచాలి
- రోడ్ల విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి
- రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు
- నిర్మాణంలో ఉన్న ఆస్పత్రులను త్వరగా పూర్తి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,మార్చి 11** :తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చే విధంగా, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రవాణా, వైద్య రంగాల్లో భారీ మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో 'రోడ్ సెక్టార్ పాలసీ-2047' లక్ష్యంగా కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల నెట్ వర్క్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. నగరంలో పెరుగుతున్న వాహనాల సంఖ్యతో వీపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. మిగతా2లో...

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా..?

- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు



**తిరువనంతపురం,మార్చి 11** : ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మిగతా2లో...

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి




**ఖమ్మం,మార్చి 11** : కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, మిగతా2లో...

# లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

- మూజువాణి ఓటుతో తిరస్కరించిన సభ
- రెండ్రోజుల పాటు సభలో సుదర్ఘంగా చర్చ
- విపక్షాల తీరుపై మండిపడ్డ అమిత్ షా
- స్పీకర్‌ను అవమానించడం తగదని కాంగ్రెస్‌కు హితవు
- ఓటింగ్ అనంతరం సభ నేటికి వాయిదా


2లో

# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

- ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం
- సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది


2లో

# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

● రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం ● సిఎం రేవంత్ తదితరుల హాజరు



**హైదరాబాద్,మార్చి 11** : తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

# ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే..

● కడియం, దానంలకు క్లీన్‌చిట్ ● వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు ● తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు ● తీర్పును స్వాగతించిన దానం, కడియం ● నేడు సుప్రీంలో కేసు తుది విచారణ


2లో


# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్


2లో

# తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ..ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ

వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం



**హైదరాబాద్,మార్చి 11** : తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే పనిచేస్తున్న టీజీఎస్పీ డీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థలకు అదనంగా కొత్త డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మిగతా2లో...

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా..?

**(మొదటి పేజీ తరువాయి)**

మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోడీ అన్నారు. ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

# ట్రాఫిక్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ అభివృద్ధి

**(మొదటి పేజీ తరువాయి)**

ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి చేయడానికి కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్య ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాలలో పనులను తక్షణమే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటికీ ఒక రింగ్ రోడ్డు నిర్మించి, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని సీఎం తెలిపారు. దీని వల్ల జిల్లాల ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన ఆకాంక్షించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో భూ సేకరణ వంటి అడ్డంకులు కలగకుండా జిహెచ్ఎంసి, రెవెన్యూ విభాగాల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ సెక్టార్ పాలసీ-2047 కు అనుగుణంగా రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమీక్షా సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలో ఎక్కడికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన ఏరియాలలో రోడ్ల అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని, దీనిపై సాధ్యాసాధ్యాలు నిశితంగా అధ్యయనం చేయాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఇక పేద ప్రజలకు అత్యాధునిక వైద్యం చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి, పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హాస్పిటల్స్ భవనాల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు.ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నామన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు.

పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం‘ అని పొంగులేటి అన్నారు.

# తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ..
# ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కొత్త సంస్థకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అనే పేరు పెట్టారు. దీనిని సాధారణంగా 'రైతు డిస్కమ్'గా కూడా పిలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. ఈ సంస్థను కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేయనున్నారు. హైదరాబాద్‌లోని మింట్ కంపౌండ్ ప్రాంతంలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త డిస్కమ్‌కు ఐఏఎస్ అధికారి ముషారఫ్ అలీ ఫరూఖీను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. విద్యుత్ రంగంలో ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త సంస్థ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. 'రైతు డిస్కమ్' ప్రధానంగా వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను చూసుకుంటుంది. వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, మిషన్ భగీరథ వంటి తాగునీటి పథకాల కోసం అవసరమైన విద్యుత్ సరఫరాను ఈ సంస్థ నిర్వహించనుంది. అలాగే హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఊఓచాః) అవసరాలకు కూడా విద్యుత్ అందించే బాధ్యత ఈ సంస్థపై ఉంటుంది.ఈ సంస్థ ద్వారా కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేయడం, ట్రాన్స్‌ఫార్మర్లు , విద్యుత్ లైన్‌ల నిర్వహణ వంటి పనులు చేపడతారు. అదేవిధంగా విద్యుత్ వినియోగాన్ని లెక్కించడం, మీటర్ల నిర్వహణ చేయడం, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం వంటి బాధ్యతలను కూడా ఈ సంస్థ నిర్వర్తిస్తుంది. కొత్త సంస్థ బోర్డు ఆఫ్ డైరెక్టర్లలో విద్యుత్ శాఖకు చెందిన పలువురు అధికారులు సభ్యులుగా ఉంటారు. వీరిలో తిరుపతి రెడ్డి, పీ. కృష్ణారెడ్డి, వంగూరు మోహన్ రావు, ఎన్. నరసింహులు వంటి అధికారులు డైరెక్టర్లుగా నియమించబడ్డారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ సరఫరా, భారీ సాగునీటి ప్రాజెక్టులు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థపై భారం పెరుగుతోంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా నిర్వహించేందుకు 'రైతు డిస్కమ్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్

● తగ్గిన ఫుడ్ ఐటమ్స్ సరఫరా

**హైదరాబాద్,మార్చి 11 :** మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్- ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.. ఈ అంశంపై హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిందని.. కావల్సినంత గ్యాస్ సరఫరా లేదన్నారు.. ప్రస్తుతం నగరంలో పదకొండు వేల హాస్టల్స్ ఉన్నాయని.. లక్షల మంది హాస్టల్స్‌లో ఉన్నారన్నారు.. ఎడ్యుకేషన్.. హాస్పిటల్‌కు సంబంధించిన హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్నారని చెప్పారు.. ‘కమర్షియల్ గ్యాస్ ఇవ్వకుంటే.. డొమెస్టిక్ గ్యాస్ రోజుకి ఒకటైన ఇవ్వాలని కోరారు.. అధికారులతో మాట్లాడాం.. రెస్పాన్స్ లేదు.. గ్యాస్ ఎక్కువగా కన్సంప్షన్ అయ్యే ఫుడ్ ఐటమ్స్ తగ్గిస్తున్నాం.. చపాతి దోశ వంటి ఐటమ్స్ తగ్గిస్తామని చెప్పాం.. హాస్టల్స్ మూసేసే పరిస్థితి రాదని అనుకుంటున్నాం..‘ అని హాస్టల్ యాజమాన్యాలు వెల్లడించాయి.

# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

**అమరావతి,మార్చి 11 :** రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. ÷ర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు. షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు. వెలగపూడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.

# ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే..

**హైదరాబాద్,మార్చి 11 :** పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు. తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

# లోక్‌సభలో స్పీకర్‌పై వీగిన అవిశ్వాసం

**న్యూఢిల్లీ,మార్చి 11 :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో బుధవారంనాడు వీగిపోయింది. విపక్ష ఎంపీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని తొలి దఫా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టగా, రెండో దఫా బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చను ప్యానల్ స్పీకర్ జగదంబిక పాల్ చేపట్టారు. రాహుల్ గాంధీ, అమిత్‌షా, రవిశంకర్ ప్రసాద్ తదితరులు చర్చలో పాల్గొన్నారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా... మూజువాణి ఓటుతో ప్రతిపక్షాల తీర్మానం వీగిపోయింది. ఆ వెంటనే లోక్‌సభను ప్యానెల్ స్పీకర్ గురువారంనాటికి వాయిదా వేశారు. స్పీకర్ సభలో పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై మంగళవారం నుంచి బుధవారం వరకు సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్షాలు చేసిన విమర్శలకు కేంద్ర మంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. స్పీకర్ అంకితభావాన్ని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ప్రతిపక్షాలు నిబంధనలు ఉల్లంఘిస్తేనే స్పీకర్ రంగంలోకి దిగారు. పార్లమెంటు నిబంధనలు నెహ్రూ హయాంలోనే రూపొందించారు. కాంగ్రెస్ రూపొందించిన నిబంధనలపై చర్చకు సిద్ధం. పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరిస్తారు. లోక్‌సభ నిబంధనల ప్రకారం స్పీకర్‌దే తుది నిర్ణయం. స్పీకర్ స్థానాన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అమిత్ షా స్పష్టం చేశారు. 'స్పీకర్ పదవికి రాజకీయాలతో సంబంధం లేదు. సభలో ఆయన అందరివాడు, అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ఎంపిక జరిగింది. అటువంటి వ్యక్తి నిబద్ధతను, నిష్పక్షపాత వైఖరిని ప్రశ్నించాల్సిన అవసరం లేదు' అని ఆయన వ్యాఖ్యానించారు. సభా నిబంధనలను కాంగ్రెస్ పార్టీ పదే పదే ఉల్లంఘిస్తోందని అమిత్ షా ఆరోపించారు. ఆయన గత చరిత్రను గుర్తు చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం సభలో అమలవుతోన్న నిబంధనలు నెహ్రూ కాలంలో రూపొందబడ్డాయి, వాటిని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సభా మర్యాదలను కాపాడటంతో ప్రతిపక్షాలు విఫలమవుతున్నాయి, నిబంధనలను పాటించకుండా స్పీకర్ పై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

● కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్



**హైదరాబాద్,మార్చి 11 :** పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

## "భూపాలపల్లి జిల్లాలో నకిలీ డాక్టర్ క్లినిక్‌పై దాడి, 45,000 విలువైన మందులు స్వాధీనం




**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 11( పీపుల్స్ న్యూస్) :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడలపేట గ్రామంలో నకిలీ వైద్యుడు నడిపిస్తున్న క్లినిక్‌పై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు. దాడిలో యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ సహా సుమారు 50 రకాల మందులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 45,000గా అధికారులు తెలిపారు.అర్హతలేని వ్యక్తులు యాంటీబయోటిక్స్ స్టెరాయిడ్స్ విక్రయించడం ప్రజారోగ్యానికి ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోంది."

## అలేరు కాంగ్రెస్ సీనియర్ నాయకుడి కుటుంబంలో వివాహ రిసెప్షన్








**హైదరాబాద్ : మార్చి 11 (పీపుల్స్ న్యూస్):**హైదరాబాద్ మన్నెగూడలోని సార్థ కన్వెన్షన్ హాల్ అలేరు నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు యల్లంల సంజీవ రెడ్డి -- సూర్యకళ దంపతుల కుమారుడు నరేంద్ వర్షల వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బంద్రు శోభారాణి -- భాస్కర్ దంపతులు కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో పలువురు రాజకీయ నాయకులు, సన్నిహితులు, అభిమానులు పాల్గొని నూతన దంపతులను అభినందించారు.వేడుక ఆత్మీయ వాతావరణంలో కొనసాగుతూ కుటుంబ సభ్యులు, అతిథులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది.

## జిన్నారం శ్రీకోదండ రామాలయానికి నూతన కమిటీ ఎన్నిక



**జిన్నారం : మార్చి 11 (పీపుల్స్ న్యూస్)ద:** జిన్నారం పట్టణంలోని శ్రీకొదండ రామాలయానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ బురెడ్డి స్వప్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఆలయ పూజారి వేదాంతి లక్ష్మణాచారి సమక్షంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా నీలం నర్సింలును ఎంపిక చేయగా, ఉపాధ్యక్షులుగా సార బాబులాల్, వడ్ల నాగభూషణంలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మహేందర్ రెడ్డి, కోశాధికారిగా కాశ నాగభూషణం, సంయుక్త కార్యదర్శిగా దోమడుగు ఈశ్వరయ్య, ఏర్పుల అశోక్ బాధ్యతలు స్వీకరించారు.కార్యవర్గ సభ్యులుగా కాష పండరి, మెట్టు సురేందర్ గౌడ్, యాదం వినోద్ కుమార్, రాళ్లకత్వ యాదగిరి, పుట్టి వీరస్వామి, పుట్టి వెంకటేశ్, క్యాతం వెంకటేష్, వడ్ల రామ్మూర్తి, ఎందని నాగేష్, చిత్తరీ యాదవ్, జిన్నారం రాము, మ్యాదరి లక్ష్మణ్, చిటుకుల వినోద్, వడ్ల రాజు, ఏర్పుల వీరేష్, మంద శ్రీధర్‌లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని నాయకులు సూచించారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## జాతీయ స్థాయి షూటింగ్ పోటీల్లో తెలంగాణ కానిస్టేబుల్ ప్రతిభ



**హైదరాబాద్ ,క్రైమ్ బ్యూరో, మార్చి 11, (పీపుల్స్ న్యూస్) :** జాతీయ స్థాయి షూటింగ్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ కు చెందిన కానిస్టేబుల్ ఎ.రాజ్‌కుమార్ (పిసి-3111)ప్రతిభ కనబరిచి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వరకు జరిగిన '19వ ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ (2025-26)'లో ఆయన ఈ ఘనత సాధించారు. కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తూ, ప్రస్తుతం స్పోర్ట్స్ ఐజీ కార్యాలయానికి అటాచ్‌మెంట్‌లో ఉండి శిక్షణ పొందుతున్న రాజ్‌కుమార్, 300 మీటర్ల రైఫిల్ ప్రోన్ వ్యక్తిగత విభాగంలో రజత పతకాన్ని, 300 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.ఈ నేపథ్యంలో డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ జి పి (స్పోర్ట్స్) డా. గజరావు భూపాల్, షూటింగ్ కోచ్ పి. శ్రీరామ మూర్తి, స్పోర్ట్స్ ఆఫీసర్ డా. ఆర్.వి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ ఏఎల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**-- ముఖ్య అతిథిలుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహనరావు, చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ, డిజైన్ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్**
**-- ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలనతో చేసిన అతిథులు**



**బాలానగర్ : మార్చి 10 ( పీపుల్స్ న్యూస్):**బాలానగర్ పారిశ్రామిక వాడలో హెచ్ఏఎల్ సంస్థలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గుర్తింపు యూనియన్ అయిన హెచ్ఏఎల్ డబ్యు యూనియన్ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ సహకారంతో వెల్ఫేర్ ఫండ్ సౌజన్యంతో హెచ్ఏఎల్ ఆడిటోరియంల కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మహిళల పాత్ర, వారి సాధికారతను గుర్తిస్తూ నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్మోహనరావు, చీఫ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ మురళీకృష్ణ, డిజైన్ జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా కార్మికులు, అధికారులు, అప్రెంటిస్ ట్రైనీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వారి ప్రతిభకు సభలో ఉన్నవారు హర్షధ్వానాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని అన్నారు. ప్రతి పురుషుడి విజయానికి వెనుక మహిళల ప్రోత్సాహం, త్యాగం ఉంటుందని వారు పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, ఉద్యోగం, పరిశ్రమలు, సాంకేతిక రంగం వంటి అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఒక తల్లిగా, అక్కగా, చెల్లిగా, భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజ అభివృద్ధికి మహిళలు విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ఏఎల్ డీజీఎం హెచ్.ఆర్ సూర్యకాంత్ రౌత్, చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, యూనియన్ అధ్యక్షుడు మరియు కన్వీనర్ కె. వెంకటాద్రి, గౌరవ అధ్యక్షుడు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, గణేష్, చంద్రరావు నాయక్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి రామచందర్ పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకులు మంజుల, జాహ్నవి, భారతి, లత, నీలవేణి, భాగ్య, సునీతతో పాటు గ్యానేశ్వర్, బాబీ, నాగార్జున, సుధీర్, వెంకటేశ్, వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, ప్రవీణ్, ప్రేమ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మహిళల ప్రతిభను, వారి కృషిని సత్కరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం పాల్గొన్న వారందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మహిళా సాధికారతకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టింది పీపుల్స్ వార్ పార్టీ నే....







**మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న**
**నాలుగున్నర దశాబ్దాల తర్వాత పుట్టిన గ్రామంలో ఆత్మీయ పలకరింపు**
**వందలాదిగా తరలివచ్చిన ప్రజలు**
**వెంకటాపూర్ లక్ష్మీదేవి పేట**













**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 11 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట వారసత్వంగా మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టింది పీపుల్స్ వాతీ పార్టీయేనని, వరంగల్ డిక్లరేషన్తో మొదలుపెట్టి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లగా రాష్ట్రవ్యాప్తంగా మరికొందరు ముందుకు వచ్చారని పీపుల్స్ వారు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అన్నారు. బుధవారం ఆశన్న పుట్టిన ఊరు నర్సింగాపూర్ గ్రామానికి చేరుకుని బాల్యమిత్రులు బంధువులు గ్రామస్తులను ఆత్మీయంగా పలకరించారు. నాలుగున్నర దశాబ్దాల తర్వాత తొలిసారి గ్రామంలో అడుగుపెట్టిన ఆశన్న ను చూసేందుకు వందలాదిగా ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆశన్న మాట్లాడారు. చిన్ననాటి జ్ఞాపకాలు ఉన్న నర్సింగాపూర్ లో మళ్లీ అడుగు పెట్టడం ఊహించనటువంటిదని అన్నారు . రామ నేపథ్యంలో జరిగిన సంఘటనలతో పాటు తండ్రి బిక్షపతి రావు నేర్పించిన అక్షరజ్ఞానం ఆయన అడుగుజాడలు ప్రశ్నించే తత్వం తనకు వచ్చాయన్నారు. సత్తన్నను నక్సలైట్లు చంపడం తనకు గుర్తుందన్నారు ప్రశ్నించిన మా నాన్నను పోస్టర్లు వేసి శిక్షిస్తామని అన్నారని తర్వాత అంతిరెడ్డి నాయకత్వంలో పొరపాటున గుర్తించడం జరిగిందని తెలిపారు. అమ్మమ్మ గ్రామం రాంపూర్ లోని భూస్వాములు అగ్రకుల వాతావరణం చూసిన తనకు ఆర్ఎస్ఎస్ నేపథ్యం పల్లెలోని పూరి గుడిసెలు ఎండాకాలంలో కాలిపోవడం వంటి సంఘటనలు సమాజంలోని సమస్యలు ఆలోచింప చేశాయన్నారు అప్పుడే రాడికల్ విద్యార్థి సంఘం ఉండేదని ఆర్ఎసి మెస్ వర్కర్స్ వాళ్లతో పరిచయాలు ఉండేవని చెన్నారెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్బంధం చేయడం వంటి సంఘటనల నుంచి ఉద్యమంలోకి వెళ్లి మార్పు కోసం శక్తి మేరకు పాటుపడడం జరిగిందన్నారు. చాలామంది రానున్న రోజుల్లో పార్టీలలో చేరడం గురించి ఆలోచిస్తున్నారని పరిస్థితిని బట్టి ప్రజలను చైతన్యం చేస్తూ మార్పు కోసం పని చేస్తానన్నారు. ప్రస్తుతం నర్సింగాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నిక జరిగిన విధానం గురించి మాట్లాడారు. నేటి యువతరం సంఘటితంగా ఆలోచించి అనుకున్నది సాధించాలని అన్నారు సమాజ మార్పు కోసం అందరికీ మంచి జరిగేందుకు ప్రజలందరితో కలిసి ముందుకు వెళతానన్నారు. కార్యక్రమంలో మాజీ జల వనరుల సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ రావు , మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎర్రబెల్లి గోపాల్ రావు, గ్రామ పెద్దలు సూర్యనేని మురళీధర్ రావు, తౌట్ రెడ్డి మల్లారెడ్డి, భాస్కరరావు, ఎర్రబెల్లి సుధాకర్ రావు, గొర్రె ఓదెలు, అల్లం, ఓదెలు యాదవ్, కొమురయ్య, రేపాల సత్యనారాయణ, తదితరులు ఉన్నారు

# కుళ్ళిన మాంసాన్ని విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 11 (పీపుల్స్ న్యూస్) :** కుళ్ళిన మాంసాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల ప్రకారం..... మంగళ్‌హాట్ లోని చిస్తీ చమన్ దర్గా సమీపంలో " ఎ టూ జెడ్ షీప్ ఒ గోట్ అఫల్స్ " పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న మహమ్మద్ అఫ్రోజ్ ఏ అఫ్రోజ్ అనే వ్యక్తి తాజా మాంసం అని నమ్మిస్తూ, నిల్వ ఉంచిన కుళ్ళిన మాంసాన్ని విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం మంగళ్‌హాట్ పోలీసులు, గోల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ , జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఇతను గతంలో కూడా ఇటువంటి నేరానికి పాల్పడగా, అప్పట్లో జీహెచ్ఎంసీ అధికారులు అతడికి జరిమానా విధించారు. నిందితుడు మహమ్మద్ అఫ్రోజ్ మంగళ్‌హాట్ లోని ఆర్‌కే పేటలో గొర్రె , మేక మాంస వ్యర్థాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అధిక లాభాల కోసం కర్ణాటక, ఢిల్లీ , జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల నుండి తక్కువ ధరకే మాంసాన్ని సేకరించేవాడు. అలా సేకరించిన మాంసాన్ని డీప్ ఫ్రీజర్లలో మరియు నిల్వ ఉన్న నీటితో నింపిన ప్లాస్టిక్ టబ్బులలో రోజుల తరబడి ఉంచేవాడు. మాంసం కుళ్ళిపోకుండా మరియు దుర్వాసన రాకుండా ఉండేందుకు ఇలా నిల్వ చేస్తూ, వినియోగదారులకు అది తాజా మాంసమని నమ్మించి విక్రయించేవాడు. తద్వారా అమాయక ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తూ ఆర్థికంగా లాభం పొందుతున్నాడు.ఈ ఘటనపై మంగళ్‌హాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఫుడ్ అడల్టరేషన్ టీమ్ జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి సదరు ప్రాంతాన్ని తనిఖీ చేయగా, అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ ఉంచిన 300 కేజీల కుళ్ళిన మాంసాన్ని గుర్తించారు. ఆ మాంసాన్ని స్వాధీనం చేసుకుని, జీహెచ్ఎంసీ అధికారుల ద్వారా క్షేమంగా పారవేయడం జరిగింది. అనధికారిక లేదా అపరిశుభ్రమైన ప్రాంతాల నుండి మాంసం మరియు ఆహార పదార్థాలను కొనుగోలు చేయవద్దని పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఇటువంటి అక్రమ కార్యకలాపాలు ఎక్కడైనా మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు తెలిపారు. గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్ర మోహన్ , కుల్సుంపుర ఏసీపీ పర్యవేక్షణలో మంగళ్‌హాట్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. రాఘవేంద్ర, ఎస్.ఐ. వినోద్, ఎస్.ఐ. శ్రుతి సిబ్బంది కలిసి ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు.

# అక్రమంగా కమర్షియల్ భవనం నిర్మాణం

## టౌన్ ప్లానింగ్ డిప్యూటీ కమిషనర్ వాటా ఎంత..? టౌన్ ప్లానింగ్ అధికారులపై ముడుపుల ఆరోపణలు..?






**కుత్బుల్లాపూర్ : మార్చి 11 (పీపుల్స్ న్యూస్)** దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేటలో కాలనీలో అక్రమ నిర్మాణం వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాలనీలోని ఫ్లాట్ నెంబర్--5లో ఒక నిర్మాణదారుడు +o2 అంతస్తుల నిర్మాణానికి మాత్రమే అనుమతి తీసుకున్నప్పటికీ, తరువాత నిబంధనలను పక్కనబెట్టి +o4 కమర్షియల్ భవనంగా నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై గతంలోనే టౌన్ ప్లానింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందినట్లు సమాచారం.ఫిర్యాదుల నేపథ్యంలో అక్కడికి చేరుకున్న అధికారులు అదనంగా నిర్మించిన అంతస్తుల స్లాబ్‌లకు రంధ్రాలు వేసి




చర్యలు తీసుకున్నట్లు చూపించి వెళ్లిపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ చర్యలు కేవలం తాత్కాలికంగానే ఉండి, అసలు అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా అడ్డుకునేలా లేవని వారు అంటున్నారు.

అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం అంటే కేవలం స్లాబ్‌లకు రంధ్రాలు వేయడం మాత్రమే కాదని, ఆ నిర్మాణం మళ్లీ కొనసాగకుండా నిరంతర నిఘా ఉండాల్సిన అవసరం ఉందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఒకవేళ నిజంగా ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలు నిజమైతే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**కనీసం నిర్మాణ పనులు కూడా ఆగలే..**

బౌరంపేట ప్రధాన రహదారులో జరుగుతున్న అక్రమ నిర్మాణన్నీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. గతంలో ఇదే ఇంటిపై అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ నిర్మాణదారుడులో ఎలాంటి మార్పు రాలేదు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ఆ భవనాన్ని సీజ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.



OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To,
Sri. GORAK JAGDISH
S/o SRI.GORAK SRIHARI
HNO:8-4-370/190,RAJ NAGAR,BORABANDA,HYDERABAD-500018

| | |
|---|---|
| Application No / Permit No | 477593/DUND/0092/2025 |
| Date | 31-01-2025 |

Sir/Madam,

Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 150.48 Sq.Mtrs (179.97 Sq.Yds) consisting of Stilt for Parking + 2 Upper Floor situated at Plot No: 5, Street/Road: DOLLAR DREAMS, Locality: DOLLAR DREAMS, Survey No: 430/PART,432/PART AND 433/PART, Bowrampet(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist). Building Permit Order- Issued - Reg

Ref:
1. Your Application No:477593/DUND/0092/2025 dated: 31-01-2025
2. G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012.
3. G.O.Ms.No.7 MA&UD, Dt.05-01-2016.
4. G.O.Ms.No. 62, MA&UD Dt. 21-03-2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri GORAK JAGDISH |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | 5 |
| 2 | Survey No | 430/PART,432/PART AND 433/PART |
| 3 | LRS APPLIED IN 2019-2020 | M/DUND/000512/2020 |
| 4 | Street | DOLLAR DREAMS |
| 5 | Village Name | Bowrampet |
| 6 | Locality | DOLLAR DREAMS |

## గుంటూరుకు చెందిన పద్మకు "ఇండియా ఆర్ట్స్--2026" అవార్డు



**గుంటూరు, మార్చి 11 (పీపుల్స్ న్యూస్) :** గుంటూరుకు చెందిన పద్మకు "ఇండియా ఆర్ట్స్--2026" అవార్డు దక్కింది.కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన ఇండియన్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ సొసైటీ ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో అందించే అవార్డులకు ఈ ఏడాది గుంటూరుకు చెందిన శాఖమూరు పద్మ ఎంపికయ్యారు. పెయింటింగ్స్ అండ్ క్లే క్రాఫ్ట్స్ విభాగంలో ప్రతిష్టాత్మకమైన "ఇండియా ఆర్ట్స్--2026" అవార్డుకు ఆమెను ఎంపిక చేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సంస్థ నిర్వాహకుల నుంచి పద్మకు అవార్డు ధ్రువీకరణ పత్రం అందజేశారు. సైన్స్లో బి.ఎడ్ పట్టభద్రురాలైన పద్మ కొంతకాలం ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. అనంతరం పెయింటింగ్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్‌పై ఉన్న ఆసక్తితో వాటి బోధన వైపు మళ్లారు. ప్రస్తుతం 5 సంవత్సరాల వయసు ఉన్న చిన్నారుల నుంచి అన్ని వయసుల వారికీ వారి ఆసక్తికి అనుగుణంగా ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్నారు.ప్రస్తుతం గుంటూరు జిల్లా లాం ప్రాంతంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా పద్మ పనిచేస్తున్నారు.

## పరిగి బీజేపీ సారథి ఎవరు

**పరిగి(వికారాబాద్):** పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీకి నాయకత్వ లోపం ఏర్పడింది. దేశంలో ఆ పార్టీకి అనుకూల పవనాలున్నా పరిగిలో మాత్రం పార్టీని నడిపే నాయకుడు లేకుండా పోయాడు. పార్టీలో ఏళ్లనుంచి కొనసాగుతున్న కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దగా ప్రచారం చేయకపోయినా కమలం గుర్తు 16వేలకుపైగా ఓట్లు సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే బీజేపీ ఎక్కువ ఓట్లు సాధించింది. ఇటీవలి పురపాలక ఎన్నికల్లోనూ ఉనికి చాటింది. రెండు వార్డుల్లో గట్టి పోటీనిచ్చింది. కొందరు అభ్యర్థులు స్వల్ప ఓట్లతో ఓడారు. పోలైన ఓట్లలో తొమ్మిది శాతం(1,659) సాధించింది. అయితే నాయకత్వలోపం సమస్యగా మారిందని కార్యకర్తలు అంటున్నారు. గతంలో ఎప్పుడూ బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో పది వేలలోపే ఓట్లు పడేవి. అయితే క్రమంగా పార్టీ బలపడుతున్న సూచనలు కన్పిస్తున్నాయి.పార్టీ జిల్లా కన్వీనర్‌గా కొనసాగుతున్న కరణం ప్రహ్లాద్‌రావు పరిగికి చెందినాయనే. అయితే ఆయన పరిగిపై దృష్టి సారించడం లేదు. చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి సైతం తన పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో పరిగిని పట్టించుకోవడం లేదని శ్రేణులు అసంతృప్తితో ఉన్నాయి. నడిపించే నాయకుడు లేకుంటే పార్టీ ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు నాయకత్వ లోపం, మరోవైపు ద్వితీయ శ్రేణి నాయకుల్లో గ్రూపులతో పార్టీకి నష్టం జరుగుతుంది. చాలా ఏళ్లుగా పరిగిలో సీనియర్ నేత కరణం ప్రహ్లాద్‌రావు పార్టీకి పెద్దదిక్కుగా కొనసాగారు.

## రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే

**దేవరకొండ, మార్చి 11 :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులే అనుకుంటున్నరని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని శివ సాయి ఫంక్షన్ హాల్‌లో చందంపేట మండలం నుండి మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు సుమారు 500 మంది బీఆర్ఎస్‌లో చేరారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో వీరందరికి జగదీశ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందన్నారు.6 గ్యారంటీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తెలిపారు. కేటీఆర్ ఎక్కడ సమావేశం నిర్వహించిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నట్లు చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలో దేవరకొండలా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గాజులు ఆంజనేయులు, బిల్యా నాయక్, రమేశ్ నాయక్, కిషన్ నాయక్, టీవీఎన్ రెడ్డి, ముత్యాల శరవయ్య, లోక్య నాయక్, వెంకట్ రెడ్డి, వల్లపు రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సుభాష్ గౌడ్, శంకర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, చంద్ర శేఖర్, రవి, నీలా రవి, రూప్లే నాయక్, అంజి గౌడ్, హరీలాల్, భవాని, చంద్ర కళ, మధు, మురళి, బాలయ్య, మోహన్ కృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం లను ఓటు బ్యాంకు లా చూస్తుంది

### మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.










**సనత్ నగర్, మార్చి 11(పీపుల్స్ న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం లను ఓటు బ్యాంకు లా చూస్తుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బుధవారం సాయంత్రం మోండా డివిజన్ లోని ఇస్లామియా మజీద్ లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఉపవాసం (రోజా) చేపట్టిన ముస్లీం సోదరులకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు నెలరోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు చేపడతారని పేర్కొన్నారు. సాయంత్రం దీక్షలు ముగిసిన అనంతరం ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఆయూబ్, ఆసీఫ్ లను ఆయన అభినందించారు. కేసీఆర్ ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేయడమే కాకుండా, రంజాన్ కిట్ ల క్రింద నూతన దుస్తులను అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా రంజాన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో మసీదు లు, ఈద్గా ల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మౌలానా, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత కూడా కెసిఆర్ ప్రభుత్వానిదేనని వివరించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లీం లను పట్టించుకోవడం లేదని, తమ ప్రభుత్వం అమలు చేసిన అన్ని కార్యక్రమాలు తుంగలో తొక్కిందని విమర్శించారు. ఓట్లను ఉపయోగించుకొని అల్లా దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న అమెరికా, ఇరాన్, ఇరాక్ యుద్ధంతో రానున్న రోజులలో సమస్యలు ఏర్పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా ఇటీవల మాజీద్ లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించగా, కమిటీ సభ్యులు వివరించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని శివ యాదవ్, గందే నాగులు, కొండాపురం మహేష్ యాదవ్, మహేందర్, మజీద్ ఏ ఇస్లా మియా కమిటీ అధ్యక్షుడు హమీద్, సాబేర్ జానీ, అజ్మత్, జబ్బార్, నాయీమ్, ఓదెల సత్యనారాయణ, ప్రేమ్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలకు పాల్పడుతున్న నలుగురు నిందితుల అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 11(పీపుల్స్ న్యూస్) :** ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ మోసాలకు సహకరిస్తున్న నలుగురు నిందితులను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు తమ కుటుంబ సభ్యులు. స్నేహితుల పేరుతో తీసుకున్న సిమ్ కార్డులను మోసపూరిత కార్యకలాపాల కోసం సరఫరా చేసినట్లు గుర్తించారు. ఫతేషా నగర్, ఈడి బజార్, సంతోష్ నగర్ కు చెందిన మహమ్మద్ సయీద్ ఉద్దీన్ ఏ ఫరీద్ (26), మోయిన్‌బాగ్ కు చెందిన మహమ్మద్ తాజుద్దీన్ (31), అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ యూనస్ ఏ అర్బాజ్ (25), ఎండి. అయూబ్ (24) లు హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల వ్యక్తికి 2025లో "బీట్నేక్స్ చెంజ్ ప్రతినిధులమని చెప్పుకుంటూ వాట్సాప్ సందేశాలు, కాల్స్ వచ్చాయి. క్రికెట్ బెట్టింగ్, తీన్ పట్టి, క్యాసినో వంటి ఆటల ద్వారా భారీ లాభాలు వస్తాయని నమ్మించి అతడిని ప్రలోభపెట్టారు. తొలుత ?20,001 డిపాజిట్ చేయగా ?5,000 లాభం రావడంతో బాధితుడు వారిని నమ్మాడు.ఆ తర్వాత నిందితుల ప్రోద్బలంతో బాధితుడు తన భార్య బ్యాంక్ ఖాతాల నుండి 2025 నుండి జనవరి 2026 మధ్య సుమారు రూ.1.5 కోట్లు వివిధ యూపీఐ ఐడిలు,క్యూఆర్ కోడ్‌లు,క్యాష్ డిపాజిట్ మిషన్ల ద్వారా చెల్లించాడు.ప్రారంభంలో రూ. 20 లక్షలు లాభంగా చూపినప్పటికీ, చివరకు మొత్తం సొమ్మును కోల్పోయాడు. బాధితుడు నగదు విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించిన ప్రతిసారీ, మోసగాళ్లు రకరకాల పేర్లతో వెబ్‌సైట్ డొమైన్‌లు మారుస్తూ అతడిని తప్పుదోవ పట్టించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ఫరీద్ గతంలో దుబాయ్‌లోని క్రికెట్ బెట్టింగ్ కాల్ సెంటర్‌లో పనిచేశాడు. భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత, స్థానికంగా ఉన్న వారికి ఒక్కో సిమ్ కార్డుకు రూ.600 ఇస్తానని ఆశ చూపి సిమ్ కార్డులు సేకరించాడు.మిగిలిన ముగ్గురు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల పేర్లతో సిమ్ కార్డులు సేకరించి ఫరిద్ కి అందించారు.ఫరిద్ ఆ సిమ్ కార్డులను దుబాయ్‌లో ఉన్న గుజరాత్‌కు చెందిన ముదస్సిర్‌కు ఒక్కోదానికి రూ.1200 చొప్పున విక్రయించాడు. ఇలా సుమారు 250 సిమ్ కార్డులను సరఫరా చేశాడు.పరారీలో ఉన్న మిగిలిన నిందితులు ఈ సిమ్ కార్డుల ద్వారా నకిలీ బెట్టింగ్ వెబ్‌సైట్లు సృష్టించి, కస్టమర్ కేర్ ప్రతినిధులలా నటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు.ఈ మేరకు పోలీసులు 05 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ పి. శివ చంద్ర నేతృత్వంలో ఎస్.ఐ.ఎ. ఉమ, హెచ్. సి. సునీల్ కుమార్ , పి.సి.లు గణేష్, సందీప్, విజయ్ కుమార్, మనీష్ కుమార్, ధరణి, శివ కుమార్ ఈ కేసును ఛేదించారు



# ఏపీలో జరిగిన ఘటనలపై సీఎం ఆవేదన వారేం చేస్తున్నారంటూ ప్రశ్న



**అమరావతి, మార్చి 11:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ కొనసాగుతోంది. ప్రారంభోపన్యాసంలో ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. బాణసంచా ప్రమాదం, శ్రీకాకుళంలో డయేరియా, రాజమండ్రి పాల కల్తీ ఘటనలు తనను బాధించాయన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని సీఎం తెలిపారు. ఇకపై కలెక్టర్లు, సెక్రటరీలు ఫీల్డ్ విజిట్స్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. ఇలాంటి ఘటనలు బాధాకరమని.. ప్రజల ప్రాణాలు లెక్క చేయకుండా ఎవ్వరు వ్యవహరించినా కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. నీరు కలుషితం కావడం, పాలు కల్తీ చేయడం, బాణసంచా నిబంధనలు ఉల్లంఘన వంటి విషయాలపై సంబంధిత విభాగాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. స్వార్థపరుల చేతుల్లో పరిస్థితులు వెళ్లకుండా, ఉదాసీనతకు తావివ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్లు, సీనియర్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కలెక్టర్లు కనీసం 8 రోజులు, సీనియర్ సెక్రటరీలు 4 రోజుల పాటు ఫీల్డ్ విజిట్లు చేయాలని సూచించారు. ఇలాంటి పర్యటనల వివరాలను పోర్టల్‌లో తయారు చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చీఫ్ సెక్రటరీ బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంలో కలెక్టర్లే అని.. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని సీఎం స్పష్టం చేశారు. ఏది వాస్తవమో అధ్యయనం చేసుకుని తగిన నిర్ణయం తీసుకునే బాధ్యత కలెక్టర్లదే అని పేర్కొన్నారు.సంజీవని ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్క్రీనింగ్‌లో 72 లక్షల మందికి వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తేలిందని అన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించాలని ఆదేశించారు. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ (జేజేఎం) కింద కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, నిధులు కోల్పోయామని విమర్శించారు. పాత స్కీమ్‌ను రూ.28 వేల కోట్లను ఖర్చు చేసేలా 2028 వరకు పొడిగించారని.. ఇది సంతోషకరమని తెలిపారు. రెండేళ్లలో జేజేఎం పథకాన్ని పూర్తి చేసి ప్రతి ఇంటికీ కుళాయి అందించాలని, స్థానిక నీటి వనరుల నుంచి నీటిని సరఫరా చేసేలా చూడాలని సూచించారు. పైప్‌లైన్ల కోసం రోడ్లు తవ్వి మళ్లీ సరిచేయకుండా వదిలేస్తున్నారని... ఈ విషయంలో ఖచ్చితంగా ఉండాల్సిందే అని సీఎం ఆదేశించారు. మ్యాజిక్ డ్రెయిన్లు వేగంగా పూర్తి చేయాలన్నారు సీఎం. ఫైబర్ గ్రిడ్ ద్వారా ఇంటర్నెట్ అందించే ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. మూడేళ్లలో ఇల్లు, ఇంటి జాగా అందించాలని.. ఉగాదికి 2.50 లక్షల మందికి, జూన్‌లో మరికొందరికి ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు అమలులోకి వస్తున్నాయని తెలిపారు. ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్చి 15 నుంచి ప్రారంభమవుతుందని, కనీసం 50 మున్సిపాలిటీలకు అవార్డులు రావాలని లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# వివేకా కేసు సునీత ఆ పిటిషన్ల తిరస్కరణ



**ఢిల్లీ, మార్చి 11 :** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై ( సుప్రీంకోర్టులో (బుధవారం) విచారణ జరిగింది. కడప వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డితో పాటు మిగతా వారి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. మూడో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు న్యాయస్థానానికి సీబీఐ అధికారులు తెలిపారు.తమ దర్యాప్తు పూర్తిచేసినట్లు సీబీఐ తరపు న్యాయవాది వెల్లడించారు. తాము లేవనెత్తిన అంశాలపై దర్యాప్తు జరగలేదని సుప్రీంకోర్టుకు సునీత తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వివరించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని విషయాలు, ఆధారాల కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించవచ్చని జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టులో సెక్షన్ 207 కింద దాఖలైన అన్ని పిటిషన్లపై నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు వెలువరించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.చార్జిషీట్ దాఖలు తేల్చిచెప్పింది. నిందితుల బెయిల్ రద్దు చేయాలని దర్యాప్తు సంస్థ, సునీత దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. ఈ కేసులో ట్రయల్ త్వరగా పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది.

# భూ వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు

**అమరావతి, మార్చి 11 :**



భూ వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్ శాఖల్లో స్పీడప్ డెలివరీపై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. (బుధవారం) అమరావతిలోని సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అనగాని పాల్గొని మాట్లాడారు. ఏపీలో సుమారు నాలుగున్నర కోట్ల ఎకరాల భూమి ఉంటే... అందులో 22ఏ నిషేధిత జాబితాలో కోటి 95 లక్షల ఎకరాల భూమి చేర్చారని ప్రస్తావించారు. గ్రామసభలు నిర్వహించి ప్రతి గ్రామంలోనూ నిషేధిత జాబితాలో ఉన్న భూముల వివరాలను అధికారులు ప్రకటించాలని సూచించారు.అవగాహన కల్పించేలి..ప్రతి రైతుకు తన భూమి గురించి అవగాహన కల్పించేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. ప్రపంచమంతా యుద్ధంతో విధ్వంసం జరుగుతుంటే.. ఏపీ మాత్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతోందని వ్యాఖ్యానించారు.తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాలనలో వేగాన్ని పెంచుతూనే.. ప్రజలకు సర్కార్‌పై సంతృప్తిని కూడా పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు అన్ని శాఖల్లోనూ 90 శాతం ప్రజల సంతృప్తిని సాధించాలని.. రెవెన్యూ శాఖలో రిజిస్ట్రేషన్ సేవలపై ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని అన్నారు. భూ వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు కలెక్టర్లు కూడా తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలపాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు.

# కావూరి సాంబశివరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం



**అమరావతి, హైదరాబాద్, మార్చి 11 :** తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) (కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర: సీఎం చంద్రబాబుకావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.కావూరి.. ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారు: కిషన్‌రెడ్డికావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి, బీజేపీ నేత కావూరి సాంబశివరావు అనారోగ్యంతో కన్నుమూశారని తెలిసి విచారం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఐదుసార్లు ఎంపీగా, కేంద్రమంత్రిగా వారు ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. రాజకీయంలో వారికున్న సుదీర్ఘ అనుభవంతో.. ప్రజాసమస్యలపై పార్లమెంటు లోపలా, బయటా తన గళాన్ని వినిపించారని ప్రశంసించారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రగతి కోసం కావూరి ఎనలేని కృషి చేశారు: మంత్రి నారా లోకేశ్కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర మాజీమంత్రి, రాజకీయ కురువృద్ధులు, మా బంధువు కావూరి సాంబశివరావు మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసి రాష్ట్ర ప్రగతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తన నియోజకవర్గ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని ప్రశంసించారు. కావూరి సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.కావూరి మరణం అత్యంత బాధాకరం: పనబాక లక్ష్మికావూరి సాంబశివరావు మృతికి మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం అత్యంత బాధాకరమని అన్నారు. కావూరి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పనబాక లక్ష్మి పేర్కొన్నారు.

# కలెక్టర్ల కాన్ఫరెన్స్ వివిధ అంశాలపై లక్ష్యాలను నిర్దేశించిన సీఎం



**అమరావతి, మార్చి 11:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 6వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు.20 నెలల్లో సూపర్ సిక్స్ హిట్.ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్లామని సీఎం తెలిపారు.విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలుఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగదా రులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తు న్నామని. తద్వారా వినియో గదా రులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టార్గెట్‌గా పెట్టుకు న్నామని సీఎం చంద్రబాబు వివరించారు.5 లక్షల మంది మహిళా పారిశ్రా మికవేత్తలే లక్ష్యంఅ ంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయి ంచామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్లు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అక్రమాలు కొనసాగుతున్న ఏసీబీ సోదాలు




**అమరావతి, మార్చి 11:** ఆంధ్రప్రదేశ్‌లోని టౌన్ ప్లానింగ్ విభాగాల్లో రెండో రోజు ఏసీబీ అధికా రులు సోదాలు చేపట్టారు. నిన్న(మార్చి 10న) మొత్తం 13 జిల్లాల్లోని మున్సిపల్ కార్పొరేషన్ల టౌన్ ప్లానింగ్ విభాగాల్లో ఏసీబీ అధికా రులు చేప ట్టిన సోదాలు కూడా కొనసా గుతున్నాయి. లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ , వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ రిజిస్టర్లు సరిగ్గా మెయింటైన్ చేయడం లేదని అధికారులు గుర్తిం చారు.కొన్ని ప్రాంతాల్లో బిల్డింగ్ ప్లాన్లను ఎలాంటి కారణాలు చూపకుండా హోల్డ్ చేశారని, మరి కొన్ని చోట్ల ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు జరిగినట్లు ఏసీబీ అధికారుల సోదాల్లో బయటపడింది. బిల్డింగ్ ప్లాన్ ఆమోదాల్లో అక్రమాలు, లంచాల ఆరోపణలపై ఈ సోదాలు జరుగుతున్నాయి. (బుధవారం) నిర్మాణాలు జరుగుతున్న, జరిగిన ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు ఇచ్చారా? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? అనేది ఆధారాలతో పరిశీలించనున్నారు ఏసీబీ అధికారులు. నిన్న గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, అనంతపురం తదితర జిల్లాల్లో సోదాలు జరిపిన ఏసీబీ బృందాలు.. ఫైల్స్, హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# జగన్ పాలన 'రాక్షస యుగం'.. వాసిరెడ్డి పద్మ తీవ్ర విమర్శలు



**అమరావతి, మార్చి 11:** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మతీవ్ర విమర్శలు గుప్పించారు. అబద్ధాలు చెప్పేందుకు జగన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. 'జగన్ రెడ్డి పాలన స్వర్ణయుగం కాదు.. రాక్షస యుగం' అంటూ ఆమె వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో కాగ్ ఇచ్చిన నివేదికను కూడా జగన్ రెడ్డి చదివి వినిపించాలని డిమాండ్ చేశారు.అప్పులపై లేఖలు రాయడం కాదని.. రైతు సమస్యల పరిష్కారం కోసం కేంద్రానికి లేఖలు రాయాలని పద్మ సూచించారు. మహిళలపై వైసీపీ నేతలు వేధింపులు చేసినప్పుడు చర్యలు తీసుకోని జగన్‌కు.. నేడు మహిళల రక్షణ గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. కల్తీ నెయ్యి, పరకామణి చోరీ కేసులో కూడా జగన్ ప్రమేయం ఉందని వాసిరెడ్డి పద్మ అనుమానం వ్యక్తం చేశారు.

# నా పార్టీకి నేనేంటో తెలుసు అన్నీ అబద్ధపు ప్రచరాలే

తిరుపతి, మార్చి 11: తిరుమల పరకామణి చోరీ కేసుపై బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ..టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనుక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు.2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకుని, అతని నుంచి డబ్బులు కొట్టేశారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు.టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను ప్రమాణం చేస్తానని.. కమిషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత లేదని, తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీతల ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు.



గురువారం, మార్చి 12, 2026 | పీపుల్స్ న్యూస్ | 6

# మేము మాట్లాడడానికి లేచినప్పుడల్లా స్పీకర్ మమ్మల్ని అడ్డుకున్నారు

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై వాడివేడి చర్చ జరుగుతోంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ స్పీకర్ పాత్రపై, ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని మోదీ రాజీ పడ్డారని పేర్కొన్నారు. ఆ విషయంపై తాను మాట్లాడుతుంటే, స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడనివ్వకుండా పదేపదే అడ్డుకున్నారని అన్నారు. భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకంద్ నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ" పుస్తకంపై కూడా చర్చ జరగకుండా చేశారని పేర్కొన్నారు. లద్ధాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నరవణె రాసిన విషయాలు చెప్పనివ్వకుండా చేశారని, అందుకే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చిందని అన్నారు."ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రజాస్వామ్య ప్రక్రియ, స్పీకర్ పాత్ర గురించి. కానీ చాలా సార్లు నా పేరు ప్రస్తావనకు వచ్చింది. నా గురించి అడ్డగోలుగా




మాట్లాడారు. వాస్తవానికి ఈ సభ భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే ప్రాతినిధ్యం వహించదు. పార్లమెంట్ అనేది దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. కానీ మేము మాట్లాడడానికి ప్రయత్ని ంచిన ప్రతీసారి మమ్మల్ని అడ్డుకున్నారు. ముఖ్యంగా యూఎస్‌తో ట్రేడ్ డీల్ విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని చెప్పినప్పుడు నన్ను మాట్లాడనీయకుండా చేశారు.– రాహుల్ గాంధీఖండించిన రవిశంకర్ ప్రసాద్రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్? అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఎప్పుడూ రాజీపడలేదని పేర్కొన్నారు. "ఇప్పుడు స్పీకర్పై అవిశ్వాస తీర్మానం ప్రస్తావన వచ్చింది. అయితే పాయింట్ ఆఫ్ ఆర్డర్? లేవనెత్తినప్పుడు చర్చకు ఆస్కారం లేదు. ప్రతిపక్ష నేతలు స్పీకర్?ను చాలా సార్లు అవమానించారు. ప్రచురించని పుస్తకం గురించి సభలో మాట్లాడడంతోనే వివాదం మొదలైంది. వాస్తవానికి స్పీకర్?పై అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలో గతంలో మాజీ ప్రధాని నెహ్రూ స్వయంగా చెప్పారు. తీవ్ర ఆరోపణలు, రుజువులు ఉంటేనే స్పీకర్?పై అవిశ్వాసం పెట్టాలని ఆయన సూచించారు. ప్రతిపక్ష నేత (రాహుల్ గాంధీ) కూడా సభలో భాగమే. ఆయనకు చక్కటి వ్యక్తిత్వం ఉండడం చాలా అవసరం" అని రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు- హరీష్ రాణా కారుణ్య మరణానికి అనుమతి




2 ఏళ్లకుపైగా కోమాలో ఉన్న ఓ వ్యక్తి కారుణ్య మరణానికి అనుమతిస్తూ సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 32 ఏళ్ల హరీశ్ రాణాకు చికిత్స నిలిపి వేయొచ్చని చెబుతూ, కారుణ్య మరణానికి అనుమతి ఇచ్చింది. తన కుమారుడికి కారుణ్య మరణం ప్రసాదించాలంటూ హరీశ్ తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. 2013లో ఒక భవనం నాలుగో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడి హరీష్ రాణా అనే వ్యక్తి తలకి తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి దశాబ్ద కాలానికి పైగా అతను కోమాలోనే ఉన్నాడు. ప్రముఖ ఆసుపత్రుల్లో చికిత్స అందించినా, అతని ఆరోగ్యంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. జీవచ్ఛవంగా మారిని తమ కుమారుడి కారుణ్య మరణానికి అనుమతివ్వాలని ఆర్థికంగా, మానసికంగా చితికిపోయిన తల్లిదండ్రులు పలుమార్లు న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే ఆ సమయంలో హరీశ్ కారుణ్యమరణానికి కోర్టులు అంగీకరించలేదు. తాజాగా ఎయిమ్స్ వైద్య బృందం మరోసారి అతడు కోలుకునే అవకాశం లేదని నివేదిక ఇవ్వడంతో హరీష్ తల్లిదండ్రులు మళ్లీ అత్యున్నత సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## బ్యాంక్‌లోకి చొరబడి గన్‌పాయింట్‌లో బెదిరించి 13 లక్షలు లూటీ



**జంషెడ్‌పూర్:** జార్ఖండ్(దారుణం జరిగింది. జెంషెడ్‌పూర్‌లోని ఓ జాతీయ బ్యాంకులోకి పట్టపగలే దోపిడీ జరిగింది. మాస్కులు ధరించిన ఆరుగురు వ్యక్తులు 13 లక్షలు లూటీ చేశారు. ఈస్ట్ సింగ్‌బమ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. బ్యాంకు భోజన విరామ సమయంలో దుండగులు చొరబడ్డారు. గన్‌పాయింట్‌లో ఉద్యోగుల్ని బెదిరించారు. ఆ తర్వాత లూటీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. బ్యాంకు సిబ్బందికి చెందిన బంగారు గొలుసులు, మొబైల్ ఫోన్లు, వ్యాలెట్లు కూడా చోరీ చేశారుఐసీఐసీఐ బ్యాంకులో సుమిత్ కుమార్ గుప్తా అనే ఐటీసీ ఉద్యోగి నగదు డిపాజిట్ చేస్తున్న సమయంలో క్రిమినల్స్ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో బ్యాంకులో విచారణ చేపట్టేందుకు సిటీ ఎస్పీతో పాటు ఇతర సీనియర్ అధికారులు అక్కడకు చేరుకున్నారు. నిందిత వ్యక్తులు చాలా పక్కగా ఈ దోపిడీకి పాల్పడినట్లు ఎస్పీ రాజ్‌కుమార్ మెహతా తెలిపారు.

## చమురు ధరల స్థిరీకరణలో భారత్ పాత్ర భేష్ అమెరికా రాయబారి సెర్గియో గోర్ ప్రశంసలు



**అమెరికా :** అంతర్జాతీయంగా చమురు ధరలను స్థిరీకరించడంలో భారత్ పాత్రను అమెరికా రాయబారి సెర్గియో గోర్ కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు స్థిరంగా ఉండడంలో భారత్ చాలా కీలక పాత్ర పోషించింది. ఆ ప్రయత్నాల్లో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం భాగమని అమెరికా గుర్తించింది. అత్యధిక చమురు వినియోగంతో పాటు శుద్ధి చేసే దేశాల్లో భారత్ ఒకటి. ఇరుదేశాల పౌరుల మార్కెట్ స్థిరీకరణ కోసం అమెరికా భారత్ కలిసి పనిచేయడం చాలా కీలకం." అని సెర్గియో గోర్ అన్నారు.చమురు సరఫరా లోటును భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నామని వెల్లడిఅంతకుముందు ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు అనుమతి ఇచ్చామని వైట్‌హౌజ్ తెలిపింది. భారత్‌లో ఉన్న కొందరు మంచి మిత్రుల వల్లే ఆ దేశానికి చమురు కొనుగోలు చేయడానికి అనుమతి ఇచ్చినట్లు శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ అన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆర్థికమంత్రి స్కాట్ బెస్సెంట్, జాతీయ భద్రతా బృందం కలిసే భారత్‌కు మినహాయింపులపై నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అమెరికా భాగస్వామి అయిన భారత్ గతంలో నిబంధనలకు కట్టుబడి చమురు కొనుగోలును నిలిపివేసిందని ఆమె వివరించారు. ఇరాన్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన తాత్కాలిక చమురు సరఫరా లోటును భర్తీ చేసేందుకు తాము కృషి చేస్తున్నామని చెప్పారు.భారత్‌కు 30 రోజుల మినహాయింపు ట్రంప్ నిర్ణయమన్న శ్వేతసౌధంరష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయమని గతంలో ట్రంప్ చెప్పిన వెంటనే భారత్ ఆపేసిందని లీవిట్ గుర్తు చేశారు. అందువల్లే వారికి అవసరం ఉన్న సమయంలో ఇబ్బందిపెట్టకుండా అనుమతులు ఇచ్చినట్లు వెల్లడించారు. సముద్రంలో ఇప్పటికే ఉన్న రష్యా ముడి చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల రష్యాకు పెద్ద ఆర్థిక లబ్ధి కూడా ఉండదని అభిప్రాయపడ్డారు. ఇరాన్ వల్ల చమురు సరఫరా విషయంలో ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించడానికి అమెరికా కృషి చేస్తోందని వివరించారు.ఇదిలా ఉండగా, చైనా రిఫైనరీల వద్ద అన్‌లోడ్ కోసం వేచి చూస్తూ దక్షిణ ఆసియా సముద్రంలో నిలిచిపోయిన రష్యా చమురును కొనుగోలు చేయమని భారత్‌కు సూచించినట్లు అమెరికా ఇంధనమంత్రి క్రిస్ రైట్ ఏబీసీ న్యూస్ ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. దీనివల్ల మార్కెట్‌లో ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ఇది రష్యా పట్ల అమెరికా విధానంలో వచ్చిన మార్పు కాదని, కేవలం ధరలను అదుపులో ఉంచేందుకు తీసుకున్న తాత్కాలిక చర్య మాత్రమే అని వివరించారు.మరోవైపు హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్తున్న చమురు ట్యాంకర్లను అమెరికా నావికాదళం ఎస్కార్ట్ చేసినట్లు ఆ దేశ ఇంధనశాఖ మంత్రి క్రిస్ రైట్ సోషల్ మీడియాలో వెల్లడించారు. గల్ఫ్ ప్రాంతంలో పెరుగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ మార్కెట్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అయితే కొద్దిసేపటి తర్వాత ఆ పోస్టును డిలీట్ చేశారు. కాగా, ఈ విషయంపై స్పందించిన అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్ హౌస్, మంత్రి క్రిస్ రైట్ వ్యాఖ్యలను ఖండించింది. హర్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే చమురు ట్యాంకర్లు, నౌకలకు అమెరికా ఎస్కార్ట్ చేయలేదని క్లారిటీ ఇచ్చింది. క్రిస్ రైట్ షేర్ చేసిన వీడియోకు తమ సిబ్బంది అనుకోకుండా తప్పుడు వ్యాఖ్యలను జత చేశారని ఓ అధికారి వివరించారు. అటు క్రిస్ రైట్ ప్రకటనను ఇరాన్ సైతం తిరస్కరించింది. ఏ చమురు ట్యాంకర్‌ను అమెరికా దళాలు హర్మూజ్ మీదుగా తీసుకెళ్లలేదని ఐఆర్‌జీసీ స్పష్టం చేసింది.

## గ్యాస్ కొరతపై కేంద్రం అబద్ధమాడుతోంది' మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ ఫైర్ పార్లమెంట్ ఎదుట ఆందోళన

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా నెలకొన్న గ్యాస్ కొరత విషయంలో కేంద్రం అనుసరిస్తున్న తీరుపై కాంగ్రెస్ మండిపడింది. గ్యాస్ కొరత గురించి వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కార్ అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. కొరత లేనప్పుడు కమర్షియల్ సిలిండర్ల సరఫరాను నిలిపివేయాలని ఏజెన్సీలకు ఆదేశాలు ఎందుకిచ్చారని ప్రశ్నలు గుప్పించారు. అలాగే, పార్లమెంట్ ఎదుట కాంగ్రెస్ ఎంపీలు ఆందోళన చేపట్టారు. ప్రధానమంత్రి రాజీపడ్డారంటూ రాసిన ఫ్లెక్సీలను పట్టుకుని పార్లమెంట్ ద్వారం వద్ద నివాదాలు చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల పర్యవసానాలు, ఎల్‌పీజీ కొరతపై చర్చించాలంటూ డిమాండ్ చేశారు. ఇందులో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ సహా ఇతర ఎంపీలు పాల్గొన్నారు.రోజురోజుకూ పరిస్థితి దిగజారుతోంది: కేసీ వేణుగోపాల్గ్యాస్ కొరత వల్ల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. కానీ భారత ప్రభుత్వం ప్రజలకు పూర్తిగా అబద్ధాలు చెబుతోందని ఫైర్ అయ్యారు. వాణిజ్య సిలిండర్లను సరఫరా చేయవద్దని గ్యాస్ ఏజెన్సీలను కేంద్రం ఆదేశించినట్లు ఆయన చెప్పారు. అలాగే, విమాన ప్రయాణ ఛార్జీలపై నియంత్రణ ఉండాలని తాము పదేపదే చెబుతున్నామని కానీ కేంద్రం పట్టించుకోవడం లేదని మరో ఎంపీ జేబీ మాథర్ అన్నారు. దేశంలో ఎల్‌పీజీ సంక్షోభం ఏర్పడుతుందని కేంద్రం ఆలోచించలేదా దీనివల్ల హోటల్ పరిశ్రమ దెబ్బతింటుందని తెలిదా అయినా బీజేపీ ఎన్నికల




రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆరోపించారు. "అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్? ధర 120 డాలర్లకు చేరింది. మంగళవారం తిరిగి బ్యారెల్ ధర 90 డాలర్లకు తగ్గింది. మొత్తంగా ముడి చమురు ధరలో చెప్పుకోదగ్గ పెరుగుదలేమీ లేదు. పైగా, ప్రస్తుతం సరఫరా అవుతున్న ముడి చమురు లేదా పెట్రోలియం ఉత్పత్తుల కోసం కనీసం 45 నుంచి 60 రోజుల ముందే ఒప్పందాలు జరుగుతాయి. ఆ సమయంలో ధరలు చాలా తక్కువగా ఉండేవి. అయినా, విమానయాన సంస్థలు అదనపు రుసుము విధించడం, అలాగే ప్రయోగం ద్వారా ప్రభుత్వం సరఫరాపై ఆంక్షలు విధించడం కాస్త మితిమీరినవిగా కనిపిస్తున్నాయి. అందుకే, ఈ విషయంపై సభలో సమగ్రమైన చర్చ జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాము."పార్లమెంట్‌లో చర్చించాలని కాంగ్రెస్ ఎంపీ డిమాండ్పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై పార్లమెంట్‌లో చర్చించాలని కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తన విధులను నిర్వర్తించకుండా పారిపోతుందంటూ విమర్శించారు. "దిగుమతులను తగ్గిస్తామని 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కానీ ఇప్పటికీ ఇతర దేశాలపైనే ఆధారపడుతున్నాం. తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరగాలి. ఇప్పటికే యుద్ధం ప్రభావం మనకు స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం విధులను నిర్వర్తించకుండా పారిపోతుంది." అని కాంగ్రెస్ ఎంపీ సుఖ్‌దేవ్ భగత్ ఆరోపించారు."చాలా రోజుల క్రితం బుక్ చేసిన గృహ గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం లేదని ఇప్పుడు చాలా మంది ఫిర్యాదు చేస్తున్నారు. దాదాపు తమిళనాడులోని అన్ని హోటళ్లు, టీ దుకాణాలు, చిన్న షాపులు కూడా మూసివేస్తున్నారు. ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడు పర్యటనకు వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికలే అత్యంత ప్రాధాన్యం. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోందని తెలిసినా ఎలాంటి ముందస్తు ప్రణాళికలు, జాగ్రత్తలు తీసుకోలేదు. ఖమేనీ మరణం పట్ల సంతాపం ప్రకటనను కూడా మనం చాలా రోజుల పాటు పట్టించుకోలేదు. ప్రస్తుం కేవలం చైనా నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తోంది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రధాని మోదీ వద్ద ఎటువంటి ప్రణాళికా లేదు"

## మావోయిస్టులకు మరో భారీ దెబ్బ



**ఒడిశా, మార్చి11:** దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం సాకారం కానుంది. ఒడిశాలోని కంధమాల్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో నీతూ కూడా ఉన్నారని జిల్లా ఎస్పీ వెల్లడించారు. మావోయిస్టు పార్టీ స్టేట్ కమిటీ సభ్యురాలు ఆమె కొనసాగుతున్నారని చెప్పారు. వీరిపై మొత్తం రూ.1.65 కోట్ల రివార్డు ఉందని ఎస్పీ వివరించారు.2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం ఆపరేషన్ కగార్‌ను చేపట్టింది. కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దేశంలో ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశాలలో మాత్రమే మావోయిస్టుల ప్రభావం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రభావం అధికంగా ఉండడంతో.. పోలీసులతోపాటు కేంద్ర భద్రతా బలగాలు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహించాయి. దీంతో ఈ రాష్ట్రంలో భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. దీనిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే భారీగా మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు.మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లో పోలీసుల కూంబింగ్ పెరగడంతో.. ఆ రాష్ట్రానికి సరిహద్దులుగా ఉన్న జార్ఖండ్, ఒడిశాలోకి ప్రవేశించారు. ఆయా రాష్ట్రాల్లో సైతం పోలీసులు కూంబింగ్ చేపట్టడంతో.. వారంతా పోలీసుల ఎదుట లొంగిపోవడం మినహా గత్యంతరం లేని పరిస్థితి నెలకొంది. ఇంకోవైపు తెలంగాణ పలువురు మావోయిస్టు పార్టీ అగ్రనేతలు లొంగిపోయిన విషయం విదితమే. ఆపరేషన్ కగార్ ద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్రం వడివడిగా అడుగులు వేస్తోంది.


## ఢిల్లీ హైకోర్టు క్యాంటీన్‌లో నిలిచిపోయిన భోజన సదుపాయం




**ఢిల్లీ, మార్చి 11 :** ఢిల్లీ హైకోర్టు క్యాంటీన్‌లో భోజన సదుపాయం తాత్కాలికంగా నిలిచిపోయింది. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా వంట ప్రక్రియకు అంతరాయం ఏర్పడటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు క్యాంటీన్ నిర్వాహకులు తెలిపారు. క్యాంటీన్ నిర్వహకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్యాస్ సరఫరా నిలిచిపోవడంతో మెయిన్ కోర్స్ భోజనం తయారు చేయడం సాధ్యం కావడం లేదు. సాధారణంగా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, సందర్శకులకు అందించే పూర్తి భోజనం ప్రస్తుతం అందుబాటులో లేదు. గ్యాస్ సరఫరా ఎప్పుడు పునరుద్ధరిస్తారో.. ఇప్పటికీ తమకు స్పష్టత లేదని నిర్వాహకులు వెల్లడించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్నవి ఇవే.గ్యాస్ లేకపోవడంతో వంట చేయలేని పరిస్థితి ఉండటంతో ప్రస్తుతం క్యాంటీన్‌లో కేవలం కొన్ని తేలికపాటి ఆహార పదార్థాలనే అందిస్తున్నారు. వాటిలో శాండ్‌విచ్‌లు, ఫ్రూట్ సలాడ్లు, ఫ్రూట్ చాట్, ఇతర తేలికపాటి అల్పాహారాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పరిమిత ఆహారంతోనే క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి.

## కలలో జరిగిన దాడిని నిజమనుకున్నా మైనర్ బాలిక మాట మార్చడంతో ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి నిర్దోషిగా విడుదల

**ఉత్తర ప్రదేశ్:** సుమారు ఏడేళ్ల క్రితం నమోదైన ఒక సంచలన కేసులో ఉత్తర ప్రదేశ్‌లోని ఒక ప్రత్యేక కోర్టు అనూహ్య తీర్పును ఇచ్చింది. తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ తన బావపై ఫిర్యాదు చేసిన ఒక బాలిక.. తాజాగా జరిగిన విచారణలో షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. ముఖ్యంగా తనపై అత్యాచారం జరిగింది నిజ జీవితంలో కాదని.. అదంతా కలలో సాగిందని పేర్కొనడంతో కేసు ఒక్కసారిగా మలుపు తిరిగింది. ఈ వాంగ్మూలం ఆధారంగా భారత వైమానిక దళానికి చెందిన అనురాగ్ శుక్లాను కోర్టు నిర్దోషిగా ప్రకటిస్తూ కేసును కొట్టివేసింది.2019 మార్చి 8వ తేదీన కాన్పూర్‌లోని నౌబస్తా ప్రాంతంలో ఉన్న తన అక్క ఇంటికి వెళ్లిందో 15 ఏళ్ల బాలిక. అయితే అదే రోజు రాత్రి తన బావ అనురాగ్ శుక్లా తనపై అఘాయిత్యానికి ప్రయత్నించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి తండ్రి, అక్క (నిందితుడి భార్య) కూడా ఇదే నిజమని చెప్పారు. దీంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. 2019 సెప్టెంబర్‌లో అనురాగ్‌ను అరెస్ట్



చేశారు. ఆయన సుమారు 19 రోజుల పాటు జైలులో గడిపి.. అక్టోబర్‌లో బెయిల్‌పై విడుదల అయ్యారు.కోర్టులో బాలిక షాకింగ్ స్టేట్‌మెంట్.ఈ కేసు విచారణలో భాగంగా మైనర్ బాలిక న్యాయమూర్తి ముందు హాజరై సంచలన విషయాలు వెల్లడించింది. ఆరోజు రాత్రి తాను యాంటీబయాటిక్ మందులు వేసుకోవడం వల్ల సగం స్పృహలో మాత్రమే ఉన్నానని.. ఆ సమయంలో తన బావ తనను తాకినట్లు కలలో అనిపించిందని పేర్కొంది. ఆ కల వల్ల ఒక్కసారిగా భయాందోళనకు గురై కేకలు వేశానని.. దానిని అందరూ నిజమని పొరబడ్డారని వివరించింది. అంతేకాకుండా బాలిక తండ్రి, నిందితుడి భార్య (బాలిక అక్క) కూడా కోర్టులో సాక్ష్యం చెబుతూ.. కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఒక పెద్ద అపార్థం వల్లే ఈ ఫిర్యాదు చేశామని అంగీకరించారు.కోర్టు నిందితుడిని నిర్దోషిగా తేల్చినప్పటికీ.. ఈ కేసు అనురాగ్ శుక్లా జీవితంపై తీవ్ర ప్రభావం చూపింది. నిర్దోషిగా బయటపడిన తర్వాత ఆయన స్పందిస్తూ.. ఈ తప్పుడు ఆరోపణల వల్ల తన కుటుంబ పరువు, తన గౌరవం మంటలో కలిశాయని ఆవేదన చెందాడు. అలాగే వైమానిక దళంలో తన వృత్తిపరమైన ఎదుగుదల కూడా ఆగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశాడు. 2020లో తనకు రావాల్సిన 'కార్పోరల్' హోదా ప్రమోషన్ ఈ కేసు కారణంగానే నిలిచిపోయిందని.. ఇప్పటికీ లీడింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌మన్‌గానే కొనసాగుతున్నానని పేర్కొన్నాడు.

# జల్‌జీవన్‌తో శాశ్వత నీటి సమస్య పరిష్కారం అయ్యేనా ?

ఏటా వరదలు, నీటి కరువు సాధారణం అయ్యింది. వర్షాకాలంలో వరదలు ముంచెత్తితే..ఎండాకాలంలో మంచినీటి కటకటలు తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కరానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన కలగడం లేదు. మనకు ఎన్నో జీవనదులు, సహజసిద్ధ వనరులు ఉన్నా, వాటిని వినియోగించడం ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. ఎండాకాలం రాగానే తాత్కాలిక పథకాలతో మంచినీటి సమస్యను గట్టెక్కిస్తున్నారు. ఇకపోతే కేంద్రం జల్‌జీవన్ మిషన్ కింద లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా..శాశ్వత పరిష్కారం చూపడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం 2028 డిసెంబరు వరకు పొడిగించింది. 2019-2024 వరకే పరిమితమైన ఈ పథకం చాలా రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాని విషయాన్ని ప్రభుత్వం పరిగణనలో తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ పథకం మొత్తం కేటాయింపులను రూ.8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రూ.2.08 లక్షల కోట్ల నుంచి రూ.3.59 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రాలకు రూ.1.51 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం కలగనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో సుజలం భారత్ పేరుతో ఒక డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను అమల్లోకి తేనుంది. దీనికింద ప్రతి పల్లెను ఒక సుజల గ్రామంగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తయినట్లు గ్రామపంచాయతీలు ధ్రువీకరించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రకటించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పథకం నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తాయి. పథకాన్ని ప్రజలు సొంతం చేసుకొని సామాజికంగా, ఉమ్మడిగా నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఏటా 'జల్ ఉత్సవ్' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని గ్రామాలనూ 'హర్‌ఘర్ జల్' గ్రామాలుగా తయారు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ పథకానికి అవసరమైన నీటి వనరులను సమకూర్చడంలో మాత్రం రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. జల్‌జీవన్ పథకం అమల్లో ఉన్నా గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీరడం లేదు. కారణం నీటి వనరులను వినియోగించక పోవడమే. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణ మైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజల్లో అవ గాహనలోపం కారణంగా భూగర్భజలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచే పటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకేకాక, మండల కేంద్రాలకు, గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగిం చేవారు లేకుండా పోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు. ఇకపోతే లక్షలాది ఎకరాలకు సరి పోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించ లేని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాం.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. పెడుతున్నా రు. కానీ వ్యయం చేస్తున్న



నిధుల్లో ఏ మేరకు క్షేత్ర స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలు న్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరు బావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపో తున్నది. విద్యుత్ డిమాండ్ తోపాటు నీటి వృధా కూడా పెరుగు తున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశం లోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నానాటికీ బోరుబావుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజ స్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. రాబోయే వేసవిలో మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

**300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్**

**రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం**

**సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్**

**వాషింగ్టన్,మార్చి11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్-అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం




చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# హార్మోజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

**● ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్,పలు నౌకలు ధ్వంసం**

**టెహ్రాన్,మార్చి11:** చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మోజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మోజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము



చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది.ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

# 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**● వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి**



**తిరుమల,మార్చి11:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది ఉత్సవాలకు ముందు మంగళవారం కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆపవాయితీగా వస్తోంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడమైనది. ఈ కారణంగా 18వ తేది విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరని టిటిడి తెలిపింది.

గురువారం,
మార్చి 12, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# బహుభాషా నైపుణ్యంతో మెదడుకు మేలు - అందుకే పిల్లలకు ఎక్కువ భాషలు నేర్పించాలట!



అప్పుడప్పుడే మాటలు నేర్చుకొంటున్న చిన్నారులు స్కూల్లో చేరే వరకు కుటుంబ సభ్యుల మధ్యే ఉంటారు. దీంతో పేరెంట్స్, ఇంట్లో వాళ్లు ఏ భాష మాట్లాడితే దాన్నే అనుకరిస్తుంటారు. స్కూల్?కు వెళ్లడం మొదలు పెట్టిన తర్వాత హిందీ, ఇంగ్లీషు వంటి భాషలు సైతం తమ సిలబస్‌లో భాగంగా నేర్చుకొంటారు. ఈ క్రమంలో కొందరు తాము నేర్చుకొన్న భాషల్లో రాయడం, చదవడం వరకు మాత్రమే పరిమితం అవుతారు. ఇంకొందరు వాటిలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాల్ని సంపాదించగలుగుతారు. ఇలా బహుళభాషాలు మాట్లాడగలిగే చిన్నారుల్లో, మెదడు చాలా చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. మరి, ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల చిన్నారులకు కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

మల్టీటాస్కింగ్! : ఈ తరం చిన్నారులు ఎంతో చురుగ్గా ఉంటున్నారు. చిన్నవయసులోనే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొంటున్నారు. ఓ వైపు చదువుకొంటూనే, మరో వైపు తమకు నచ్చిన వ్యాపకాల్లో రాణిస్తున్నారు. అయితే, సాధారణ చిన్నారులతో పోలిస్తే, ఎక్కువ భాషలు నేర్చుకొన్న పిల్లలు మరింత చురుగ్గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మనం ఏ భాషలో ప్రశ్న సంధిస్తే తిరిగి అదే భాషలో సమాధానమివ్వగల సామర్థ్యం వారికి ఉంటుందట. ఒకే సమయంలో వేర్వేరు భాషల్లో మాట్లాడినప్పటికీ దానికి తగిన విధంగా వారు మారిపోగలరని పేర్కొంటున్నారు. దీన్నే ఇంగ్లిష్‌లో 'జగ్లింగ్ స్కిల్స్' (జీబస్త్రశ్రీఱఅస్త్ర ంఎఱశ్రీశ్రీం) అని పిలుస్తారు. ఇలాంటి వారికి మల్టీ టాస్కింగ్ స్కిల్స్ ఎక్కువగా ఉంటాయట. అంతే కాదు, చిన్నారుల దృష్టిని మరల్చాలని ఇతరులు ప్రయత్నం చేసినప్పటికీ అది సఫలం కాదట. ఇలాంటి పిల్లలు భవిష్యత్తులో మల్టీ టాస్కింగ్ చేయడంలో సిద్ధహస్తులుగా మారతారని తెలియజేస్తున్నారు. అంతేకాదు, వెంట వెంటనే విభిన్నమైన పనులు చేయడంలోనూ నేర్పరులుగా రాణిస్తారని వివరిస్తున్నారు. ఎక్కువ భాషలు నేర్చుకొన్న చిన్నారుల్లో ఒకే సమయంలో రెండు పనుల్ని చేయగలిగే సామర్థ్యం పెరుగుతుందని పలు అధ్యయనాల్లో తేలింది.

మెదడు చురుగ్గా : భాషలు నేర్చుకోవడానికి, మెదడు చురుగ్గా పనిచేయడానికి సంబంధం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకొన్నప్పుడు వాటికి సంబంధించిన పదజాలమంతా బ్రెయిన్?లో నిక్షిప్తమై ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుందట. అంతేకాదు, ఏ భాషనైతే మాట్లాడు తున్నామో, దానికి సంబంధించిన పదజాలాన్ని మాత్రమే ఎంచుకొనేలా మెదడు వేగంగా స్పందిస్తుందని అంటున్నారు. ఇలా మెదడుకు చురుకుదనం అలవాటవుతుందట. దీనికి సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో ఒకే భాషపై పట్టున్న వారి కంటే రెండు కంటే ఎక్కువ భాషలు మాట్లాడగలిగే వారు చాలా చురుగ్గా ఉన్నట్లు కొన్ని పరిశోధనల్లో గుర్తించాత్రణ : పిల్లలకు సంతోషమొచ్చినా, కోపమొచ్చినా వారిని నియంత్రించడం కష్టం. కానీ, ఒకటి కంటే ఎక్కువ భాషలు తెలిసిన చిన్నారులు మాత్రం తమ భావోద్వేగాలను తామే నియంత్రించుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, ఎక్కువ భాషలు తెలిసిన పిల్లలు ఒక భాషలో మాట్లాడుతున్నప్పుడు దానికి సంబంధించిన పదాలను మాత్రమే ఉపయోగిస్తారు. వాటిలో ఇతర భాషలకు చెందిన పదాలు రాకుండా జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఎలాగైతే ఇతర భాషా పదాలు రాకుండా తమని తాము నియంత్రించుకొంటారో, అలాగే భావోద్వేగాల విషయంలోనూ ప్రవర్తిస్తారని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే వీరిలో ఏకాగ్రత కూడా ఎక్కువగా ఉంటుందట. ఎలాంటి కష్టమైన పనైనా సరే పూర్తి దృష్టి దాని పైనే పెట్టగలరట. అంతేకాదు, తాము అనుకొన్న దాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ఉండడం బహు భాషా ప్రావీణ్యం ఉన్న చిన్నారుల నైజం. పైగా తాము చేసే పని వినూత్నంగా ఉండాలనీ అనుకుంటారట.

# చివరి దశకు చేరుకుందా- సూపర్నోవాగా పేలిపోనుందా- కొత్త అధ్యయనంలో షాకింగ్ విషయాలు!



విశ్వంలోని అత్యంత భారీ నక్షత్రాలలో ఒకటైన "ఔూ +64"పై శాస్త్రవేత్తలు ఒక సంచలనాత్మక ఆవిష్కరణ చేశారు. ఈ భారీ నక్షత్రం ఇప్పుడు దాని జీవితపు చివరి దశకు చేరుకుంటోందని, భవిష్యత్తులో ఇది సూపర్నోవాగా పేలిపోవచ్చని ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. దీనిపై మరిన్ని విరాలను తెలుసుకునే ముందు అసలు సూపర్నోవా అంటే ఏంటో తెలుసుకుందాం రండి.

సూపర్నోవా అంటే: సూపర్నోవా అంటే విశ్వంలో భారీ నక్షత్రాలు తమ జీవిత కాలం చివర్లో సంభవించే అత్యంత భారీ, ప్రకాశవంతమైన పేలుడు. ఇది కొన్ని వారాల పాటు ఒక మొత్తం గెలాక్సీ కంటే ఎక్కువ కాంతిని వెదజల్లుతుంది, ఇనుము కంటే బరువైన మూలకాలను అంతరిక్షంలోకి విడుదల చేస్తుంది. ఇవి న్యూట్రాన్ నక్షత్రాలు లేదా బ్లాక్ హోల్స్ వంటి అవశేషాలను వదిలివేస్తాయి.

పేలుడుకు కారణం: నక్షత్రం తన ఇంధనాన్ని కోల్పోయి, సొంత గురుత్వాకర్షణ శక్తికి లోనై, లోపలికి కూలిపోవడం (ఎశీశ్రీశ్రీఖజూంవ) వల్ల ఈ భారీ పేలుడు సంభవిస్తుంది.

జీవిత కాలం ముగింపు: సూర్యుడి కంటే 10 రెట్లు లేదా అంతకంటే ఎక్కువ ద్రవ్యరాశి ఉన్న నక్షత్రాలు మాత్రమే సూపర్నోవాగా మారతాయి.

ఫలితాలు: ఈ పేలుడు అంతరిక్షంలోకి భారీగా పదార్థాన్ని వెదజల్లుతుంది. ఇవి కొత్త నక్షత్రాలు, గ్రహాల ఏర్పాటుకు దోహదపడతాయి. ఇకపోతే తాజా పరిశోధనకు ఏథెన్స్‌లోని నేషనల్ అబ్జర్వేటరీ శాస్త్రవేత్త గొంజలో మున్యోస్-సాంచెజ్ నాయకత్వం వహించారు. ఈ అధ్యయనానికి సంబంధించిన వివరాలను నేచర్ ఆస్ట్రానమీలో ఇటీవల ప్రచురించారు. ఈ అధ్యయనం ప్రకారం, 2014 సంవత్సరంలో ఈ నక్షత్రంలో ఒక కీలక మార్పు సంభవించింది. ఈ భారీ నక్షత్రం ఎరుపు రంగు సూపర్‌జెయింట్ (చల్లని) నుంచి అరుదైన పసుపు రంగు హైపర్‌జెయింట్‌గా మారుతూ గణనీయమైన పరివర్తన చెందుతోంది. శాస్త్రవేత్తలు ఈ పరివర్తనను "ఔూ +64" సూపర్‌నోవాగా పేలిపోయేందుకు సిద్ధమవుతోందనడానికి సంకేతంగా భావిస్తున్నారు. విశాల విశ్వంలో ఈ "ఔూ +64" నక్షత్రాన్ని 1980లలో గుర్తించారు. ఆ సమయంలో ఇది అసాధారణంగా భారీగా, చల్లగా ఉన్నట్లు గమనించారు. దీని పరిమాణం చాలా పెద్దది, ఎంతగా అంటే దీని వ్యాసార్థం మన సూర్యుడి కంటే దాదాపు 1500 రెట్లు ఎక్కువ. ఇది ద్రవ్యరాశి పరంగా సూర్యుడి కంటే దాదాపు 28 రెట్లు బరువుగా ఉంటుంది. దీంతో ఇది విశ్వంలో తెలిసిన అతిపెద్ద నక్షత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ నక్షత్రం మన పాలపుంత ఉపగ్రహ గెలాక్సీ అయిన లార్జ్ మాగెల్లానిక్ క్లౌడ్‌లో ఉంది. విశేషమేంటంటే, "ఔూ +64" మన గెలాక్సీ వెలుపల ఒక వివరణాత్మక చిత్రంగా సంగ్రహించిన మొదటి నక్షత్రం. ఈ చిత్రాన్ని వెరీ లార్జ్ టెలిస్కోప్ ఇంటర్ఫెరోమీటర్‌తో తీశారు. ఈ చిత్రం నక్షత్రం చుట్టూ దట్టమైన ధూళి ప్రవాహాన్ని వెల్లడించింది, ఇది నక్షత్రం వయస్సు పెరిగే కొద్దీ నిరంతరం ద్రవ్యరాశిని కోల్పోతోందని నిర్ధారిస్తుంది. 5 మిలియన్ ఏళ్ల కంటే తక్కువ వయస్సు: ఆసక్తికరంగా భారీ పరిమాణంలో ఉన్నప్పటికీ, ఈ నక్షత్రం చాలా చిన్నది (వయసు పరంగా). శాస్త్రవేత్తలు దీని వయస్సు 5 మిలియన్ సంవత్సరాల కంటే తక్కువగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. సాధారణంగా భారీ నక్షత్రాలు చాలా తీవ్రంగా మండుతాయి, అందువల్ల తక్కువ జీవితకాలం ఉంటాయి. ఇంకో వివరంగా చెప్పాలంటే, భారీ నక్షత్రాలు వాటి ద్రవ్యరాశి కారణంగా విపరీతమైన గురుత్వాకర్షణను కలిగి ఉంటాయి. దీనివల్ల లోపలి భాగంలో అణు ఇంధనం (చీబఎశ్రీమ్ఖీ ఖీబవశ్రీ) చాలా వేగంగా మండుతుంది. ఇవి సూర్యుడి కంటే 20-30 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో, కొన్ని మిలియన్ సంవత్సరాల లోపే శక్తిని కోల్పోయి, చివరికి సూపర్నోవా పేలుడుతో నశించిపోతాయి.

ఈ నేపథ్యంలోనే ఇప్పుడు "ఔూ +64" కూడా ఊహించిన దానికంటే త్వరగానే దాని ముగింపు దశకు చేరుకుంటోందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎందుకంటే గత 20 ఏళ్లలో ఈ నక్షత్రంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోవడాన్ని గమనించారు. దీని స్పెక్ట్రం మారిపోయింది, ఉపరితల ఉష్ణోగ్రత 1000 కెల్విన్‌కు పెరిగింది. 2010 నుంచి ౧ా+ౠజు ప్రాజెక్ట్ పర్యవేక్షణలో నక్షత్రం సాధారణ ప్రకాశం హెచ్చుతగ్గులు అకస్మాత్తుగా ఆగిపోయాయని వెల్లడైంది. ఇంకా నక్షత్రం రంగులో మార్పులు గమనించారు, ఇది ఉష్ణోగ్రత పెరుగుదలకు సంబంధించినదిగా పరిగణిస్తారు. 2011లో మరో కీలక సంఘటన జరిగింది. ఈ నక్షత్రం ప్రకాశం అకస్మాత్తుగా తగ్గింది. అయితే 2013-2014 మధ్యకాలంలో దాని ప్రకాశం సాధారణ స్థితికి చేరుకుంది. ఈ సమయంలో శాస్త్రవేత్తలు దాని స్వరూపంలో గణనీయమైన మార్పును గమనించారు. ఇది ఎరుపు సూపర్‌జెయింట్ నుంచి పసుపు హైపర్‌జెయింట్‌గా మారింది. నక్షత్రంలో జరిగిన ఈ నాటకీయ పరిణామాలు ఏదో పెద్ద సంఘటన జరుగుతుందని సూచిస్తున్నాయి. అయితే ఇందుకు కారణం దాని బయటి పొరలలో ఒక సహచర నక్షత్రం దాగి ఉండటం లేదా అది భారీ మొత్తంలో పదార్థాన్ని బయటకు పంపి, తనను తాను కప్పివేసుకుని ఉండటం కూడా అయి ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# హర్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా? యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే పరిస్థితేంటి? నిపుణులు ఏం అంటున్నారు?



అమెరికా - ఇజ్రాయెల్‌లతో యుద్ధంలో ఉన్న ఇరాన్ హర్ముజ్ జలసంధిని మూసివేసిన ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఎల్‌పీజీ వంటగ్యాస్ డెలివరీల వ్యవధిని పెంచేశారు. మార్చి 7 నుంచి ఇప్పటివరకు గృహ వినియోగ సిలిండర్ ధర సగటున రూ.60 పెరిగింది. వాణిజ్య సిలిండర్ ధరను రూ.115 వరకు పెంచారు. యుద్ధం కనుక దీర్ఘకాలంపాటు కొనసాగితే, ఎల్?పీజీ కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం దేశీయ ఇంధన మార్కెట్?ను కాపాడడానికి మంగళవారం నిత్యావసర వస్తువుల చట్టం (ఈసీ యాక్ట్?)ను అమల్లోకి తెచ్చింది. దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్?పీజీ ఉత్పత్తిని పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ లాంటివి జరగకుండా గృహ వినియోగదారులకు 100 శాతం వంట గ్యాస్? సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వాహనదారులకు సీఎన్?జీ కూడా నిరంతరం సరఫరా అయ్యేలా చూడాలని స్పష్టం చేసింది. ఇక కమర్షియల్ ఎల్?పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ఇప్పటికే ఇబ్బందులు మొదలయ్యాయి. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు రేట్లు భారీగా పెరిగాయి. త్వరలోనే పెట్రోలు, డీజిల్ ధరలనూ పెంచుతారని అంటున్నారు. మన దేశం వినియోగించే ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీలలో దాదాపు 85 నుంచి 89 శాతం విదేశాల నుంచే వస్తోంది. భారత్ ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే వీటిని కొనుగోలు చేస్తుంటుంది. ఆ దేశాల నుంచి హార్ముజ్ జలసంధి మీదుగా భారత్‌లోని ఓడరేవులకు ఇంధన వనరులు చేరుతాయి. మరి ఇప్పుడు ఏర్పడిన హార్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా? ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ వార్ నెలల తరబడి కొనసాగితే భారత్ పరిస్థితేంటి? ఎన్ని నెలలకు సరిపడా ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ నిల్వలు భారత్ దగ్గరున్నాయి? పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్ ఇంధన ధరలపై పడుతుందా? అనే అంశాలపై ఇంధన రంగ నిపుణుల విశ్లేషణను ఈ కథనంలో తెలుసుకుందాం.

హర్ముజ్ ఎఫెక్ట్ - ఇరాన్ ప్లాన్హర్ముజ్ జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. ఇది పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని అరేబియా సముద్రంతో కనెక్ట్ చేస్తుంది. అందుకే ఇది అత్యంత వ్యూహాత్మక సముద్ర మార్గం. సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ), కువైట్ వంటి దేశాలకు చెందిన ముడి చమురు, సహజ వాయువు హర్ముజ్ జలసంధి మీదుగానే ప్రపంచ దేశాలకు సప్లై అవుతుంది. ఇప్పుడు ఈ మార్గం మీదుగా ఆయిల్ ట్యాంకర్లు, నౌకలను ఇరాన్ ఆర్మీ వెళ్లనివ్వడం లేదు. తద్వారా అరబ్ దేశాలకు ఆరో ప్రాణమైన చమురు వ్యాపారాన్ని దెబ్బతీసి, తనపై దాడులు చేస్తున్న అమెరికాపై ఒత్తిడిని పెంచాలని ఇరాన్ భావిస్తోంది. కానీ ఈ పరిణామం ప్రభావం ఇంధన వనరుల కోసం అరబ్ దేశాలపైనే ఆధారపడిన భారత్ లాంటి దేశాలపైనా పడుతోంది. ఈ యుద్ధం ఎక్కువ కాలం కొనసాగదు: ఎంకే సురానా"ప్రస్తుతానికి మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగానే ఉంది. కానీ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ సైనిక ఉద్రిక్తతలు ఎక్కువ కాలం పాటు కొనసాగే అవకాశాలు లేవు. ఎందుకంటే ప్రపంచం అంతపెద్ద అంతరాయాన్ని ఎక్కువ కాలం పాటు భరించలేదు. చమురు వాణిజ్యం కుదేలు అవుతున్నందున అరబ్ దేశాలు దౌత్యపరమైన మార్గాల్లో ఈ యుద్ధాన్ని ఆపే దిశగా అడుగులు వేయొచ్చు. అయితే ఈ యుద్ధం ఆగ్గ వరకు చమురు సంక్షోభాన్ని ప్రపంచ దేశాలు ఎంత సమర్థంగా ఎదుర్కొంటాయి అనేది కీలకమైన అంశం. పశ్చిమాసియా నుంచి ముడి చమురు సప్లైలో ఏర్పడిన అంతరాయాలు ఇప్పటికే మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. దీని ఫలితంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. హర్ముజ్ జలసంధి మీదుగా ప్రతిరోజు 20 మిలియన్ టన్నుల చమురు సప్లై జరిగేది. ఇప్పుడది ఆగిపోయింది" అని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) మాజీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకే సురానా విశ్లేషించారు. ఇలాంటి సంక్షోభాల్లో రెండు అతిపెద్ద నష్టాలు"ఇలాంటి సంక్షోభాల సమ. కానీ రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ లాంటి ప్రైవేట్ రిఫైనరీలు ఎక్కువగా రష్యా నుంచి చమురును కొంటున్నాయి. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనాల కొరతను భారత్ ఎదుర్కొంటుందని నేను భావించడం లేదు. అయితే ఎల్ఎన్‌జీ విభాగంలో భారత్ బలహీనంగా ఉంది. దాదాపు 60 శాతం ఎల్ఎన్‌జీని మనం ఒక్క ఖతర్ నుంచే సప్లై చేసుకుంటున్నాం. ఈవిషయంలోనూ వైవిధ్యాన్ని పాటిస్తే బాగుండేది. పశ్చిమాసియా సైనిక ఘర్షణ ముగిసే వరకు పైప్ లైన్ల ద్వారా ఎల్ఎన్‌జీ సప్లైకు అంతరాయం ఏర్పడొచ్చు. ఈ పరిస్థితి రాకూడదు అంటే, చమురు దిగుమతుల కోసం దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకోవాలి. షిప్పింగ్ లభ్యతను, ఆయిల్ రిఫైనరీల సామర్థ్యాన్ని పెంచాలి. అత్యవసర పరిస్థితుల్లో వైటల్ లేదా ట్రాఫిగురా వంటి స్పాట్ మార్కెట్ల నుంచి ముడి చమురును కొనొచ్చు. అయితే అక్కడ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం మూడు నెలల కంటే ఎక్కువ కొనసాగితే అది పెద్ద సమస్యలు ఎదురుకావచ్చు" అని ఇంధన రంగ నిపుణుడు సుదీటున్నాం. ఈవిషయంలోనూ వైవిధ్యాన్ని పాటిస్తే బాగుండేది. పశ్చిమాసియా సైనిక ఘర్షణ ముగిసే వరకు పైప్ లైన్ల ద్వారా ఎల్ఎన్‌జీ సప్లైకు అంతరాయం ఏర్పడొచ్చు. ఈ పరిస్థితి రాకూడదు అంటే, చమురు దిగుమతుల కోసం దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకోవాలి. షిప్పింగ్ లభ్యతను, ఆయిల్ రిఫైనరీల సామర్థ్యాన్ని పెంచాలి. అత్యవసర పరిస్థితుల్లో వైటల్ లేదా ట్రాఫిగురా వంటి స్పాట్ మార్కెట్ల నుంచి ముడి చమురును కొనొచ్చు. అయితే అక్కడ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం మూడు నెలల కంటే ఎక్కువ కొనసాగితే అది పెద్దదేశాల నుంచి దిగుమతి చేసుకునే చమురుపైనే భారతదేశం ఆధారపడటం వల్ల, సప్లైకు అవాంతరం కలిగినప్పుడల్లా ఇక్కడ ఇంధన ధరలు పెరుగుతాయి. ప్రస్తుతం ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. ఈ ధరలే ఎక్కువ కాలం పాటు కొనసాగితే, చమురు మార్కెటింగ్ కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులపైకి బదిలీ చేస్తాయి. అంటే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచుతాయి. దీనివల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. రవాణా ఖర్చులు పెరిగితే, నిత్యావసరాల రేట్లు కూడా పెరుగుతాయి" అని ఆర్థికవేత్త శరద్ కోహ్లీ విశ్లేషించారు. చమురు, సహజ వాయువు రంగానికి భారత్ ప్రాధాన్యత పెంచాలి"ఇకనైనాయంలో రెండు అతిపెద్ద నష్టాలు ఉంటాయి. మొదటిది ఏమిటంటే, సరఫరా లభ్యత అంతగా ఉండదు. రెండోది ఏమిటంటే, మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. ఎందుకంటే ప్రపంచ దేశాల దగ్గర అంతపెద్దగా ఇంధన నిల్వలు ఉండవు. సప్లైలో ఏమాత్రం అనిశ్చితి ఏర్పడినా ముడి చమురు ధరలు పెరిగిపోతాయి. దీంతో రవాణా ఛార్జీలు పెరుగుతాయి. ఫలితంగా నిత్యావసరాల రేట్లు పెరుగుతాయి. ఈ అంశం జన జీవితాలపై భారాన్ని పెంచుతుంది" అని ఎంకే సురానా తెలిపారు. భారత్ చమురు నిల్వలు రెండు కేటగిరీలు"భారతదేశ చమురు నిల్వలను రెండు కేటగిరీలుగా డివైడ్ చేయొచ్చు. మొదటి కేటగిరీ వ్యూహాత్మక (స్ట్రాటజిక్) నిల్వలు. రెండో కేటగిరీ కార్యాచరణ (ఆపరేషనల్) నిల్వలు. భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు కేవలం ఆరు రోజులకే సరిపోతాయి. కానీ కార్యాచరణ నిల్వలను దాదాపు 74 రోజుల వరకు వినియోగించుకోవచ్చు. ఈ రెండు కేటగిరీల చమురు కూడా ఆయిల్ రిఫైనరీల ట్యాంకులు, ఓడరేవుల వద్ద ఉంటుంది. ఈ నిల్వల వల్లే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు పెరిగినా, వెంటనే పెట్రోలు, డీజిల్ ధరలను భారత ప్రభుత్వం పెంచదు. అంటే ఇంధన ధరల పెరుగుదలను అడ్డుకునే అస్త్రంగా ఈ నిల్వలు పనికొస్తున్నాయి. ముడి చమురు కొరత కారణంగా వీటినీ వాడుకునే పరిస్థితి వస్తే, పెట్రోలు, డీజిల్ రేట్లు పెరుగుతాయి. వంట గ్యాస్ (ఎల్‌పీజీ)ను భారత చమురు కంపెనీలు ఇప్పటికే నష్టానికి అమ్ముతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వాటిపై నష్టాల భారం మరింత పెరిగే ముప్పు ఉంది" అని ఐసీఆర్ఏ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కో గ్రూప్ హెడ్ ప్రశాంత్ వశిష్ట్ హెచ్చరించారు. ముడి చమురు సేకరణ నుంచి పంపింగ్ దాకా

"ముడి చమురు, సహజ వాయువు పశ్చిమాసియా దేశాలు, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, రష్యాల నుంచి భారతదేశంలోని ఓడరేవులకు చేరుకుంటాయి. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా ఆయిల్ రిఫైనరీలకు వాటి సప్లై జరుగుతుంది. అనంతరం వాటిని ఆయిల్ రిఫైనరీలలో ప్రాసెస్ చేసి పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, విమాన ఇంధనంలుగా మారుస్తారు. తదుపరిగా దేశవ్యాప్తంగా ఉన్న డిపోలు, పెట్రోల్ పంపులకు పంపిణీ చేస్తారు. ఈవిధంగా సేకరణ నుంచి పంపింగ్ వరకు దాదాపు 45 నుంచి 60 రోజుల టైం పడుతుంది" అని ప్రశాంత్ వశిష్ట్ చెప్పారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో భూగర్భంలో వ్యూహాత్మక నిల్వలు

"భారతదేశం వద్దనున్న వ్యూహాత్మక చమురు నిల్వల విషయానికొస్తే, ఇవి పెట్రోలియం మంత్రిత్వ శాఖలోని చమురు కంపెనీల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పర్యవేక్షణలో ఉంటాయి. ఇందుకోసం సాధారణంగా 6 నుంచి 8 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును సిద్ధంగా ఉంచుతారు. వీటిని అత్యవసరాల్లో వినియోగిస్తారు. భద్రతా కారణాల దృష్ట్యా వ్యూహాత్మక చమురు నిల్వలను కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలలో భూగర్భంలో దాచి ఉంచారు. ఇక కార్యాచరణ నిల్వలను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్? పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి చమురు కంపెనీలు నిర్వహిస్తాయి. ఇవి 50 నుంచి 60 రోజుల అవసరాలను తీర్చగలవు. సంక్షోభ సమయంలో జాతీయ చమురు సరఫరాకు మద్దతు ఇవ్వాలని ప్రైవేట్ శుద్ధి కర్మాగారాలను ప్రభుత్వం ఆదేశించొచ్చు" అని సీనియర్ ఇంధన రంగ నిపుణుడు సుధీర్ బిష్ట్ తెలిపారు.

దిద్దుబాటు చర్యలతోనే సంక్షోభాలను ఎదుర్కోవచ్చు"భారత ప్రభుత్వరంగ ఆయిల్ కంపెనీలు ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి చమురును కొంటున్నాయి. కానీ రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ లాంటి ప్రైవేట్ రిఫైనరీలు ఎక్కువగా రష్యా నుంచి చమురును కొంటున్నాయి. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనాల కొరతను భారత్ ఎదుర్కొంటుందని నేను భావించడం లేదు. అయితే ఎల్ఎన్‌జీ విభాగంలో భారత్ బలహీనంగా ఉంది. దాదాపు 60 శాతం ఎల్ఎన్‌జీని మనం ఒక్క ఖతర్ నుంచే సప్లై చేసుకుంటున్నాం. ఈవిషయంలోనూ వైవిధ్యాన్ని పాటిస్తే బాగుండేది. పశ్చిమాసియా సైనిక ఘర్షణ ముగిసే వరకు పైప్ లైన్ల ద్వారా ఎల్ఎన్‌జీ సప్లైకు అంతరాయం ఏర్పడొచ్చు. ఈ పరిస్థితి రాకూడదు అంటే, చమురు దిగుమతుల కోసం దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకోవాలి. షిప్పింగ్ లభ్యతను, ఆయిల్ రిఫైనరీల సామర్థ్యాన్ని పెంచాలి. అత్యవసర పరిస్థితుల్లో వైటల్ లేదా ట్రాఫిగురా వంటి స్పాట్ మార్కెట్ల నుంచి ముడి చమురును కొనొచ్చు. అయితే అక్కడ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం మూడు నెలల కంటే ఎక్కువ కొనసాగితే అది పెద్ద సమస్యలు ఎదురుకావచ్చు" అని ఇంధన రంగ నిపుణుడు సుధీర్ బిష్ట్ చెప్పారు. చమురు రేట్ల పెరుగుదల కొనసాగితే అంతే సంగ"విదేశాల నుంచి దిగుమతి చేసుకునే చమురుపైనే భారతదేశం ఆధారపడటం వల్ల, సప్లైకు అవాంతరం కలిగినప్పుడల్లా ఇక్కడ ఇంధన ధరలుటున్నాం. ఈవిషయంలోనూ వైవిధ్యాన్ని పాటిస్తే బాగుండేది. పశ్చిమాసియా సైనిక ఘర్షణ ముగిసే వరకు పైప్ లైన్ల ద్వారా ఎల్ఎన్‌జీ సప్లైకు అంతరాయం ఏర్పడొచ్చు. ఈ పరిస్థితి రాకూడదు అంటే, చమురు దిగుమతుల కోసం దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకోవాలి. షిప్పింగ్ లభ్యతను, ఆయిల్ రిఫైనరీల సామర్థ్యాన్ని పెంచాలి. అత్యవసర పరిస్థితుల్లో వైటల్ లేదా ట్రాఫిగురా వంటి స్పాట్ మార్కెట్ల నుంచి ముడి చమురును కొనొచ్చు. అయితే అక్కడ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. ఈ ధరలే భారాన్ని వినియోగదారులపైకి బదిలీ చేస్తాయి. అంటే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచుతాయి. దీనివల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. రవాణా ఖర్చులు పెరిగితే, నిత్యావసరాల రేట్లు కూడా పెరుగుతాయి" అని ఆర్థికవేత్త శరద్ కోహ్లీ విశ్లేషించారు. చమురు, సహజ వాయువు రంగానికి భారత్ ప్రాధాన్యత పెంచాలి"ఇకనైనా చమురు, సహజ వాయువు రంగానికి జాతీయ స్థాయి ప్రాధాన్యతను భారత అనుమతులు ఇవ్వాలి. దేశం ఇంధన స్వాతంత్ర్యం వైపు పయనించాలంటే చమురు, గ్యాస్ రంగానికి స్వేచ్ఛ ఇవ్వాలి. తగినన్ని అవకాశాలు, ప్రోత్సాహకాలను కల్పించాలి. అలాంటప్పుడే అంతర్జాతీయ సంక్షోభాల ప్రభావం భారత ఇంధన మార్కెట్‌పై పడదు" అని ఆర్థిక నిపుణుడు అనిల్ అగర్వాల్ తెలిపారు.

## సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకాన్ని ఆవిష్కరించిన మేయర్ కోలగని శ్రీనివాస్....



**కరీంనగర్:** సంచార జాతులు, సమగ్ర సర్వే, సంచార , అర్ధసంచార , విముక్త జాతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల అధ్యయనంపై రూపొందించిన పుస్తకాన్ని బుధవారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారి సంచార జాతుల పై తెలంగాణ లో సామాజిక సమరసతా వేదిక సమగ్ర సర్వే నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సామాజిక సమరత బాధ్యులు మాట్లాడుతూఅక్టోబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు తెలంగాణలోని 29 జిల్లాల్లో 33 తెగల వారిని సమరత కార్యకర్తలు కలిశారని, 1450 కుటుంబాల వద్దకు 70 మందికి పైగా సమరసతా కార్యకర్తలు వెళ్లి 7000 మందికి పైగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారని తెలిపారు. ముఖ్యంగా ఈ సందర్భంగా ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు 25 కి పైగా విషయాలను ప్రశ్నావళిగా రూపొందించడం జరిగిందన్నారు. వాటి ఆధారంగా సేకరించిన సమాధానాలతో పారదర్శకమైన గణంకాలతో మ్యాప్ లు,గ్రాఫ్స్ తో , 136 పేజీలతో కలర్ బొమ్మలతో కూడిన ఒక పుస్తకం ప్రచురించటం జరిగిందని వివరించారు. దీని వల్ల అటు ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం,విశ్వ విద్యాలయాల కులపతులు,ఆచార్యులకు, సివిల్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు,ఇటు సేవా కార్యక్రమాలు చేసే స్వచ్ఛంద సేవా సంస్థలకు,సామాజిక కార్యకర్తలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగా స్వాతంత్ర్యం పొంది ఇన్నేళ్ళైనా సంచార జాతులు రాజ్యాంగ ఫలాలు అందక,బిక్కు బిక్కుమని బ్రతుకులు ఈడుస్తున్న దీన,దుఖితులు ఇంకా ఈ సమాజంలో వున్నారనే సత్యం అందరికీ బోధ పడుతుందన్నారు. పక్కా ఇళ్ళు,చదువు, వైద్యం, టాయిలెట్స్,విద్యుత్, ఉద్యోగాలు, మంచి నీళ్లు, ప్రభుత్వ పథకాలు,కుల సర్టిఫికెట్స్, ఆధార్ కార్డులు మొదలైనవి అందక జీవిస్తున్న ఈ వర్గాల వారి కోసం సమరసతా వేదిక అండగా నిలుస్తుందన్నారు. అటు పాలకులు ఇటు సభ్య సమాజం ఈ వర్గాల వారిని తోటి భారతీయులుగా భావించి,వారి అభ్యున్నతికి ఉపయోగ పడే సూచనలు,సలహాలు అందించే విధంగా ఈ పుస్తకం తెలుగులో,ఇంగ్లీష్ భాషలలో ప్రచురించడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో సామజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి,తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు,బోయిని పురుషోత్తం,కనికరం లక్ష్మణ్,ఉండేటి శ్రీకాంత్,దావు సంతోష్ కుమార్ సమరసత సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయండి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్.**



**ఏలూరు జిల్లా :** చింతలపూడి లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల అమలును వేగవంతం చేయాలని శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జవాహ్రా కార్యాలయంలో మున్సిపల్, రెవిన్యూ, విద్యుత్ శాఖ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను సమన్వయంతో నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల అమలులో జాప్యాన్ని ఉపేక్షించబోమని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బోడ నాగ భూషణంను పరామర్శించిన ఎమ్మెల్యే రోషన్



**ఏలూరు జిల్లా :**ఇటీవల అస్వస్థత గురైనమాజీ ఎంపీటీసీ, మాజీ సొసైటీ డైరెక్టర్ బోడ. నాగభూషణమును శాసనసభ్యులు రోషన్ కుమార్ మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బోడ నాగ భూషణం గురైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ పాత చింతలపూడి లోని ఆయన స్వగృహానికి వెళ్లి నాగభూషణం ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనకు అందుతున్న వైద్య సేవలు చికిత్స విధానంను అడిగి తెలుసుకున్నారు. నాగభూషణం అనారోగ్యం నుండి త్వరితగతిన కోలుకొని యధా ప్రకారం జనజీవనంలోకి రావాలని రోషన్ కుమార్ ఆకాంక్షించారు.

## తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి.నిత్యాన్నదాన పథకమునకు విరాళం



**ఏలూరు జిల్లా :**ఎన్ టి ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలము, తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు ఖమ్మం వాస్తవ్యులు కీర్తిశేషులు అనంత పద్మావతి జ్ఞాపకార్థం వారి భర్త అయిన వెంకటేశ్వర్లు రూ. 10,116/- రూపాయలు విరాళముగా అందజేసియున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సిబ్బంది శ్రీ స్వామి వారి ప్రసాదములు అందజేయుట జరిగినది అని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి నూతక్కి సాంబశివరావు తెలియజేసియున్నారు.

## మూత్ర పిండాల ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన పెంచుకోలేమా !

### (12 మార్చి "ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవం" సందర్భంగా)

ప్రతి ఏటా మార్చి 2వ గురువారం ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవం (వరల్డ్ కిడ్నీ డే)" జరుపుకుంటూ కిడ్నీల ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన పెంచుకోవడం, ప్రచారం నిర్వహించడం నిరంతరం జరగాలి. ప్రపంచవ్యాప్తంగా 10 శాతం వరకు పెద్దలు ఏదో ఒక రకమైన మూత్రపిండాల సమస్యలతో బాధ పడుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మూత్రపిండ సమస్యలు ముదిరితే లక్షలాది రోగులు అకాల మరణం బారిన పడుతున్నారు. మూత్ర పిండాల సమస్యలను నిరోధించడానికి ముందస్తుగా పరీక్షలు చేయించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రాణాలు దక్కుతాయని గమనించాలి. మూత్ర పిండ సమస్యలు నిశ్శబ్దంగా తీవ్రరూపం దాల్చుతుంటాయి. ముత్ర పిండాలు రక్తం నుండి వ్యర్థాలను, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేస్తూ బిపీ, ఎలక్ట్రొలైట్ సమతుల్యత కల్పిస్తూ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయ పడతాయి.

ప్రపంచ మూత్ర పిండాల దినోత్సవం – 2026 ఇతివృత్తం :

మూత్ర పిండాల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడానికి "ఇంటర్నేషనల్ కిడ్నీ ఫౌండేషన్", "ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కిడ్నీ పౌండేషన్" సంయుక్తంగా 2006 నుంచి ప్రతి సంవత్సరం మార్చి మాసంలో రెండవ గురువారం, అనగా 12 మార్చి 2026 రోజు "ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. మూత్ర పిండాల ఆరోగ్య సంరక్షణకు చేపట్టవలసిన జీవనశైలి మార్పులు, తరుచుగా పరీక్షలు, సాధారణ మెలకువలు లాంటి అంశాలను విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతోంది. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం–2026 ఇతివృత్తంగా "అందరికీ మూత్ర పిండాల ఆరోగ్యం : ప్రజల సంరక్షణ, భూగోళ రక్షణ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

మూత్ర పిండాల ఆరోగ్య పరిరక్షణ చర్యలు:

మూత్ర పిండాల ఆరోగ్య సంరక్షణకు నిత్యం తగినంత నీటిని త్రాగడం,సమతుల ఆహారం తీసుకోవడం, రక్తపోటు నియంత్రణ, మధుమేహ అదుపు, క్రమం తప్పకుండా వ్యాయామం, ధూమ పానానికి దూరంగా ఉండడం,అతిగా మద్యం సేవించకుండా ఉండడం, మితిమీరిన ఇతర నొప్పి నివారణ మందులు వాడకాన్ని తగ్గించడం, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, మూత్ర పిండాల పట్ల అవగాహన కలిగి ఉండడం, ఆరోగ్యకరమైన జీవనశైలినా పాటించడం, దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటివి పాటించాలి. మూత్ర పిండ సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు అలసట, పాదాల వాపు, చీలమండల వాపు, మూత్ర విసర్జనలో మార్పులు, బలహీనత, ఆకలి మందగించడం, నురగ లేదా రక్తంతో కూడిన మూత్ర విసర్జన, కళ్ళ చుట్టు వాపు, వికారం వంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. మూత్ర పిండాల సమస్య తీవ్రత పెరిగి వైఫల్యానికి లోనయితే డయాలిసిస్,మూత్ర పిండ మార్పిడి కూడా అవసరం అవుతాయి.

మూత్ర పిండ సమస్యలకు కారణాలు – రోగ లక్షణాలు :

మధుమేహం, అధిక బిపీ ఉన్న వారు క్రమం తప్పకుండా కిడ్నీల పని తీరు పరీక్షలు చేయించుకోవాలి. జన్యుపరమైన కారణాలు కూడా కిడ్నీ సమస్యలకు రాకుండా కావచ్చని గమనించాలి. గుండె జబ్బులు, స్ట్రోక్ చరిత్ర ఉన్న వ్యక్తులకు మూత్ర పిండ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. 60 ఏండ్లు పైబడిన వృద్ధులు, అధిక బరువు, పునరావృత ఇన్ఫెక్షన్లు, మూత్ర పిండాల్లో రాళ్లు ఉన్న వ్యక్తులు, మూత్ర పిండాల ప్రభావంతో దీర్ఘకాలిక మందులు వాడే వ్యక్తులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. మూత్ర పిండాల ఆరోగ్య పరీక్షలకు రక్తం, మూత్రం, ఇమేజింగ్, కిడ్నీ బయాప్సీ, అదనపు పరీక్షలు లాంటివి డాక్టర్లు పర్యవేక్షణలో చేయించుకోవాలి.అన్ని రకాల మూత్ర పిండ సమస్యలను నివారించకపోవచ్చు. కాని బిపీ, షుగర్, బరువు నియంత్రణ, దురలవాట్లకు దూరంగా ఉండడం, నొప్పి నివారణ మందులను తగ్గించడం, క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోవడం, వ్యాయామం చేయడం లాంటి జీవనశైలిని పాటించాలి. ప్రారంభ దశలో నిశ్శబ్దంగా వచ్చే మూత్ర పిండ సమస్యలకు సకాలంలో స్క్రీనింగ్ చేయించుకోవడం ముఖ్యమని తెలుసుకోవాలి. వృద్ధులు, అధిక బిపీ, అధిక షుగర్, తెలివిగా తినడం, గుండె జబ్బులు, జన్యుపరమైన చరిత్ర కలిగిన వ్యక్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మూత్ర పిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. నేటి ఒక చిన్న ప్రయత్నం రేపటి పెద్ద సమస్యను నివారిస్తుందని మరిచిపోరాదు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## క్రమమైన జీవనశైలి పునాదిగా ఉజ్వల భవిష్యత్తు డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు







**కరీంనగర్:** పి ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాలలో "ఎమినెంట్ ఎక్స్ఫర్ట్ – ఇంటర్నేషనల్ స్పీకర్" ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల పాల్గొని మాట్లాడుతూ మన క్రమబద్ధమైన జీవనశైలి పునాదిగా ఆశించిన లక్ష్యాలను అధిగమించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఒక వ్యక్తి విద్యావంతుడు, గుణవంతుడు లేదా మంచి ఉద్యోగం పొందిన వ్యక్తి అయినట్లయితే అతని ద్వారా కుటుంబంలోనే కాకుండా తదుపరి తరాల అభివృద్ధికి కూడా మార్గం సుగమమవుతుందని తెలిపారు. "మీ కుటుంబంలో ఆ మొదటి విద్యావంతుడు మీరు అయితే ఎలా ఉంటుందో ఊహించండి" అని విద్యార్థులను ఆలోచింపజేసి ప్రేరేపించారు. అలాగే విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకుంటే జీవితంలో గొప్ప విజయాలను సాధించవచ్చని పేర్కొన్నారు. "సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ" అనే సూత్రాన్ని వివరిస్తూ, ఆరోగ్యవంతమైన శరీరంలోనే మంచి ఆలోచనలు, మంచి జ్ఞానం వికసిస్తాయని వివరించారు.చదువుపై కూడా ఆయన కొన్ని విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు వరుసగా గంటల తరబడి చదవకుండా ప్రతి గంటకు చిన్న విరామం తీసుకుంటూ చదివితే నేర్చుకున్న విషయాలు ఎక్కువకాలం గుర్తుంటాయని చెప్పారు. అలాగే కేవలం పదిసార్లు చదివే బదులు ఒకసారి రాయడం ద్వారా ఆ విషయం మరింత బలంగా గుర్తుండిపోతుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మన ఊరి కవి సినారె చెప్పిన భావాన్ని ఉదహరిస్తూ ఇలా అన్నారు:"నేను ఏసీ గదిలో ఉన్నా కూడా నాకు ఉడుక పోస్తుంది. ఎందుకో నాకు అర్థమైంది. అది ఏమిటో తెలుసా? ఈ రోజు నేను కవిత రాయలేదు."అదే విధంగా విద్యార్థులు కూడా తమ టైం టేబుల్ను పూర్తి చేయనప్పుడు అలాంటి అసంతృప్తి కలగాలి, అప్పుడు మాత్రమే వారు క్రమశిక్షణతో ముందుకు సాగగలరని తెలిపారు. "కసి ఉంటే కృషి జరుగుతుంది, కృషి జరిగితే ఫలితం వస్తుంది" అనే సందేశంతో విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఒ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి గారు విద్యార్థులకు విద్య, ఆరోగ్యం, క్రమశిక్షణ, కృషి వంటి అంశాలపై సమగ్రంగా, ప్రేరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు. ఈ ప్రసంగం విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచి, వారి భవిష్యత్ లక్ష్యాల సాధనకు ప్రేరణను ఇస్తుందని వివరించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, 150 మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు

## 14 న జరిగే అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్ చేయాలి...

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**







కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న తలపెట్టిన "మహా పాదయాత్ర"ను బీజేపీ శ్రేణులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతలు, కార్పొరే టర్ లతో బుధవారం రోజున కరీంనగర్ లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో "అంజన్న ఆశీర్వాద యాత్ర" సన్నాహక సమావేశం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పదవిని బిజెపికి ఎప్పగిస్తే తన పార్లమెంటు పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రకటించారన్నారు. అంజన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా బిజెపిని ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని అప్పగించడంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మొక్కు చెల్లించుకోవడానికి సిద్ధమయ్యారని, ఆ మేరకే ఈనెల 14న అంజన్న ఆశీర్వాదయాత్ర పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉపసర్పంచులు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ తో పాటు దాదాపు పదివేల మంది కార్యకర్తలతో కలిసి ఈ మహా పాదయాత్ర ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేయబోతున్నారని తెలిపారు.ముఖ్యంగా 14వ తేదీనే 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలుజరుగుతున్నందునపాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తేతకుండా , క్రమశిక్షణతో యాత్ర ముందుకు కొనసాగాలన్నారు.14న (శనివారం) ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి బిజెపి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని సూచించారు.ముఖ్యంగా బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులంతా తప్పకుండా అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనాలన్నారు. 14న ఉదయం 7 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం నుండి ఈ మహా పాదయాత్ర ప్రారంభమవుతుందనీ , రేకుర్తి, కొత్తపల్లి, గంగాధర, పూడూరు, కొడిమ్యాల, మల్యాల మీదుగా కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకోవడం జరుగుతుంది అని, దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేంద్రమంత్రి బండి సంజయ్ మొక్కులు చెల్లించనున్నారని తెలిపారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, వాసాల రమేష్ , సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, ఓదెలు తో పాటు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, కరీంనగర్ జోన్ బాధ్యులు, వివిధ మోర్చాల బాధ్యులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీడీపీ నేత "చింతల"



**ఏలూరు జిల్లా :**

పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చి ప్రార్థనలు జరిపిన పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వటం ఆనవాయితీ పురస్కరించుకొని ఈరోజు డౌన్ సెంటర్ దగ్గర ఉన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో మాజీ తిరుపతమ్మ దేవస్థానం చైర్మన్ సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ,మాజీ జెడ్పీటిసి గజ్జి కృష్ణమూర్తి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంట్ అధికార ప్రతినిధి నలమోలు వెంకట శివరామకృష్ణ ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు,మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదల శ్రీనివాసరరావు, కన్వీనర్ బోళ్ల రవికుమార్, మాజీ ఎంపీటీసీ కాకాని బ్రహ్మాశీ పెనుగంచిప్రోలు గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ బాబు,మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్, షేక్ ఆలీ,నల్లపునేని కొండ,ముండ్లపాటి ప్రభాకర్ రావు ముండ్లపాటి రాము మండల బీసీ సెల్ అధ్యక్షులు మూసిబోయిన కృష్ణ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు గుగులోతు రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామపంచాయతీ వార్డు మెంబర్ లగడపాటి ప్రవీణ్, మాదినేని వెంకట్రావు ,మాదినేని విక్రం, మాదినేని శివ,కెవిఆ ర్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ సముద్రాల రామారావు,తాటిపూడి సత్యం బాబు,దొడ్ల కొండ, కంభం చిరంజీవి, దేవరశెట్టి రాంబాబు, సొసైటీ బోర్డు మెంబర్ కనపర్తి శ్రీను, ముళ్లగిరి రాంబాబు, బాడిశా చిన్న మీరయ్య, చింతల పాండవులు, షేక్ సుభాని,తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**- విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు**

**- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**



**పరిగి మార్చి 12 :** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీటీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా నస్కల్ కస్తూరిబా గాంధీ, బాలికల పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందు బాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకు ంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం - షీ టీం ఇన్చార్జి స్రవంతి**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు,



గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం - ఎస్సై మోహన్ కృష్ణ**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళాబృందం, సభ్యులు సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో సాగు భూములకు గాలం

**- దౌర్జన్యంగా రైతుల భూములు లాక్కోవడం సరైనది కాదు**

**- భూసేకరణ వెంటనే ఆపాలని - పరిగి సిపిఎం డిమాండ్**



**పరిగి మార్చి 12 :** అభివృద్ధి పేరుతో సాగు చేసుకునే భూములను ఆక్రమించుకుంటారా భూసేకరణ వెంటనే ఆపకపోతే ఊరుకునేది లేదంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఎం జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోలు, కాలాపూర్ గ్రామంలో 1198 ఎకరాలు ఇండస్ట్రీ కారిడార్ పేరుతో ప్రభుత్వం పేదల భూములు సేకరణ చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బుధవారం సిపిఎం జిల్లా నాయకుల బృందం రాపోల్, కళాపూర్ గ్రామాలను సందర్శించి రైతులతో మాట్లాడి భూ సేకరణలో ప్రభుత్వం తీసుకుంటున్న భూములు పరిశీలించి, వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బుస్సా చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, మాట్లాడుతూ.. అభివృద్ధి పేరుతో రాపోల్, కళాపూర్ గ్రామాలలో 1197 ఎకరాలు పేదరైతుల వ్యవసాయ భూముల రైతులకు ఎలాంటి సమాచారం గాని వారి అభిప్రాయ సేకరణ గాని చేయకుండ ఏకపక్షంగా ప్రభుత్వం లక్కోవడాని సరైనది కాదన్నారు. అసలు ఆ గ్రామాలలో 1197 ఎకరాలు ప్రభుత్వం ఎందుకు తీసుకుంటుందో రైతులకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా వారికీ ఎలాంటి సమాధానం చెప్పకుండా భూములు తీసుకోవడం దుర్మార్గం అన్నారు. ఆ గ్రామాల రైతులకు వేంటనే అధికారులు సరైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

2013 భూసేకరణ చట్టం ప్రకారం మూడు పంటలు పండే సారవంతమైన భూములలో ఇండస్ట్రియల్ కారిడర్ ఏర్పాటు చెయ్యడం ఎవరి ప్రయోజం కొరకని ప్రశ్నించారు. గత ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచితే ,ఇప్పటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదలకు ఉన్న ఎకరం, అర ఎకరం భూములు లాక్కుంతుందని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టానికి వ్యతిరేకంగా రైతులకు తెల్వకుండానే నోటిఫికేషన్ విడుదల చెయ్యడం విడ్డురం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, స్పందించి రాపోల్, కళాపూర్, గ్రామాలలో భూ సేకరణ వెంటనే అపాలని లేకపోతే రైతులతో ప్రభుత్వనికి వ్యతిరేకంగా పోరాటం తప్పదని హేచ్చరించారు. ఈ కార్యక్రమం ఆ గ్రామాల రైతులు బాలకిష్టయ్య, మాణిక్యం, నర్సిములు, జీవరత్నం, చెన్నయ్య, చంద్రయ్య, భాగ్యమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయినా మా భూములు ఇచ్చేదే లేదు

**- అభివృద్ధి పేరుతో వ్యవసాయ భూములు లాక్కుంటారా**

**- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న కాడ్లాపూర్, రైతులు**





**పరిగి మార్చి 12 :** బీద రైతుల కడుపు కొట్టి, బడా పారిశ్రామిక వేత్తలకు భూములను కారు చౌకగా కట్ట బెట్టడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి అలవాటుగా మారి పోయింది. తనకు నచ్చిన బడాబాబుల కోసం భూసేకరణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ భూములను బలవంతంగా సేకరించే బాధ్యతను సీఎం భుజాన వేసుకున్నట్టున్నారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం కడ్లాపూర్, గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు కోల్పోతున్న రైతులు, మా ప్రాణం పోయినా పార్కు ఏర్పాటుకు సెంటు భూమి కూడా ఇవ్వమని రైతులు మండిపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే వెనక తీసుకోవాలన్నారు. లేని యెడల ఇక్కడి పాలకుల ఇళ్ళ ముందు పెద్ద ఎత్తున నిరసన చేపడతామని రైతులు హెచ్చరించారు.

**- ప్రజా ప్రభుత్వం పేరుతో భూములు లాక్కుంటారా**

**- మాజీ సర్పంచ్**

ప్రజా ప్రభుత్వమంటూ పేద ప్రజల ఇల్లు కూల్చడం బీద రైతుల భూములు లాక్కోవడమే పనిగా పెట్టుకున్నాడు రేవంత్ రెడ్డి, అని కడ్లాపూర్, మాజీ సర్పంచ్ జంగయ్య, అన్నారు. కమిషన్లకు అలవాటు పడ్డ ఇక్కడి ఎమ్మెల్యే నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పేరుతో పార్కులు, రిజినల్ రింగ్ రోడ్డు, ట్రిబుల్ ఆర్, రోడ్డు అంటూ రైతుల భూములు దౌర్జన్యంగా భూములు లాక్కునేందుకు ప్రోత్సహిస్తూ కమిషన్లు తీసుకుంటున్నాడు అంటూ మాజీ సర్పంచ్ జంగయ్య, మండిపడ్డారు. రైతుల భూముల జోలికి వస్తే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ కోసం సన్న, చిన్నకారు, దళితుల, అసైన్డ్‌మెంట్ రైతుల భూములే పోతున్నాయి అర, ఎకరం, రెండెకరాలు ఉన్నా భూములు పోతే రైతులు ఎలా బతకాలని.. భూములను నమ్ముకునే జీవిస్తున్నా అన్నదాతలు గొల్లుమంటున్నారని మాజీ సర్పంచ్ మండిపడ్డారు.

**- ఏటా మూడు పంటలు పండిస్తాం - గాండ్ల వెంకటయ్య,**

మాకు మొత్తం 24 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మేము ముగ్గురం అన్నదమ్ములం ఒక్కొక్కరికి ఆరెకరాలు, ఎకరాలు, ఉండగా ప్రతి ఏటా తమ భూముల్లో రెండు నుండి మూడు పంటలు పండిస్తాం. ఈ భూముల, ను సాగు చేయడం ద్వారా తమ జీవనోపాధిని పొందుతున్నమ్మన్నారు. ఇట్టి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే మాతో పాటు సుమారు 350, నుండి 450, కుటుంబాలన్నీ నిర్వాసితులవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా, వ్యవసాయ కార్మికులు కూడా తమ జీవనోపాధిని కోల్పోతారని రైతు, గాండ్ల వెంకటయ్య, తెలిపారు.

**- పారిశ్రామిక ఏర్పాటుతో భూగర్భ జలాలు కలుషితమవుతాయి**

ఈ ప్రాంతంలో పారిశ్రామిక పార్కును స్థాపించాలనే ప్రతిపాదిత ప్రణాళికలు స్థానిక పర్యావరణంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు నాయక్, పరిశ్రమలు కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత, అన్ని సారవంతమైన భూములు బంజరుగా మారుతాయని, ఈ ప్రాంతంలోని భూగర్భ జలాలు నీటి వనరులు కలుషితమవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు గోవింద్ నాయక్, తెలిపారు.

# నస్కల్ పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం






**పరిగి మార్చి :** నవ జ్యోతి యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్, కార్యక్రమం బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని నస్కల్, జిల్లా పరిషత్ పాఠశాలలో నవ జ్యోతి యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలను తొలగించి చెత్త, కాగితాలను క్లీన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఇటీవలే నూతనంగా ఎన్ను కోబడిన నవజ్యోతి యోజన సంఘం కమిటీ తరఫున సేవ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ పారావేయొద్దన్నారు. గ్రామంలో ప్రతి వాడలో చెట్లను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మక్త వెంకటాపూర్ గ్రామాని ఆదర్శ గ్రామం చేస్తా

**- మక్తవెంకటాపూర్ గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్**

**- వార్డు సభ్యులతో కలిసి అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన సర్పంచ్**



**కుల్కచర్ల మార్చి 12** మక్త వెంకటాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం మక్తవేంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితి నిధులనుంచి అండర్ డ్రైనేజీ పనులను బుధవారం నాయకులతో కలిసి ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ మక్త వెంకటాపూర్ గ్రామంలో ప్రతి గల్లీకి అండర్ డ్రైనేజ్ వేసి గ్రామాన్ని పరిగి నియోజకవర్గంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,వార్డు సభ్యులు సూర్యనాయక్, హర్యా నాయక్,కిషన్ నాయక్,బుడ్డా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్,రామారావు లాలూ నాయక్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చలో బాడంగ్ పేట్ యుద్ధభేరి వాల్ పోస్టర్ రిలీజ్ చేసిన బీఎస్పీ నాయకులు



**కుల్కచర్ల మార్చి 12** రంగారెడ్డి జిల్లాలో మార్చి 15 ఆదివారం సాయంత్రం 5 గంటల జరిగే చలో బాడంగ్ పేట్ యుద్ధభేరి మహాసభ వాల్ పోస్టర్ ను బిఎస్పి పార్టీ పరిగి నియోజకవర్గం ఇన్చార్జి దండు వెంకట్ నాయకులతో కలిసి కుల్కచర్ల మండల కేంద్రంలో బుధవారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాధి పార్టీ వ్యవస్థాపకులు కాన్సిరాం జన్మదినాన్ని మార్చి 15 ను బహుజనుల పండుగ దినంగా ఆరోజు భారీ బహిరంగ సభ యుద్ధభేరి నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ దేశాన్ని మనువాదులు ధనవంతులే కాదు నిరుపేదలు నిరక్షరాసులు అంటరాని వారు అణిచివేతకు అత్యాచారానికి గురవుతున్న వారు కూడా ఈ దేశాన్ని పాలించగలరని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అడుగుజాడలలో నడిచి బిఎస్పి పార్టీ పెట్టి జాతీయ పార్టీగా మార్చి, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో చివరిగా ఉన్న చమార్ కులస్తురాలైన బెహెన్జీ కుమారి మాయావతిని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిని చేసి అంబేద్కర్ సిద్ధాంతంతో ఏదైనా సాధ్యం అని నిరూపించిన నిరంతర రాజకీయ మాంత్రికుడు మన్నెవార్ కాన్సిరాం గారని,ఆయన జన్మదినం బహుజనుల పండుగ దినం జరపాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు రాజు, నాగని మహేష్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సబ్ కలెక్టర్ ను కలిసిన ముజాహిద్ పూర్ గ్రామ రైతులు



**కుల్కచర్ల మార్చి 12** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా సబ్ కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రిందట ఇందిరా గాంధీ ప్రధానమంత్రి ఉన్న సమయంలో భూమిలేని ఎస్సీ కుటుంబాలకు ఇనాం భూములు అందించారని, ఎన్నో సంవత్సరాల నుండి (తరాల) ఇనాం భూములు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని, ఆ భూములను భూ భారతి ద్వారా పట్టాలు ఇప్పించాలని వికారాబాద్ జిల్లా సబ్ కలెక్టర్ రాజేశ్వరికి వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిన వారం రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ గ్రామ సర్పంచ్ దేశ్ముఖ్ చంద్ర భూపాల్ రావు,వార్డు సభ్యులు భీంభాస్కర్, గ్రామపంచాయ కారోబర్ యాదయ్య,మాజీ వార్డు సభ్యులు అంబుదాస్,కాకి శివ, గ్రామ రైతులు బాలయ్య అంజిలయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.




# టీమిండియాకు రూ. 24.25 కోట్లు

**• న్యూజిలాండ్‌కు రూ.13.08 కోట్ల ప్రైజ్ మనీ**

**ముంబై,మార్చి11:** టీ20 ప్రపంచ కప్ 2026 విజేతగా టీమిండియా నిలిచిన సంగతి తెలిసిందే. వరుసగా రెండోసారి, ఓవరాల్‌గా మూడో సారి పొట్టి ప్రపంచ కప్‌ను సగర్వంగా ముద్దాడి చరిత్ర సృష్టించింది. దీంతో భారత జట్టుకు బీసీసీఐ రూ.131కోట్ల భారీ నజరానాను ప్రకటించింది. ఐసీసీ కూడా టోర్నీ ప్రైజ్‌మనీ రూ.103 కోట్లకు సంబంధించిన పంపిణీ వివరాలను వెల్లడించింది. విజేతగా నిలిచిన టీమిండియాకు రూ.24.25 కోట్లు దక్కాయి.ప్రైజ్ మనీ పంపిణీ ఇలా..భారత్ (ఛాంపియన్): రూ. 24.25 కోట్లున్యూజిలాండ్ (రన్నరప్): రూ.13.08 కోట్లుసౌతాఫ్రికా (సెమీ ఫైలిస్ట్): రూ.9.24 కోట్లు ఇంగ్లండ్: రూ.8.96 కోట్లుసూపర్ 8లో నిష్క్రమించిన జట్లకు.. వెస్టిండీస్: రూ.4.95 కోట్లుపాకిస్థాన్: రూ.4.80 కోట్లుజింబాబ్వే: రూ.4.52 కోట్లుశ్రీలంక: రూ.4.37 కోట్లులీగ్ స్టేజ్ జట్లకు..అఫ్గానిస్తాన్, ఆస్ట్రేలియా, యూఎస్ఏ: తలో రూ.2.85 కోట్లు స్కాట్లాండ్: రూ.2.56 కోట్లు,ఐర్లాండ్: రూ.2.50 కోట్లు,ఇటలీ, నెదర్లాండ్స్, యూఏఈ, నేపాల్:



# వరుసగా రెండు విజయాలు

**• సమిష్టి కృషితో రాణించిన టీమిండియా జట్టు**

**ముంబై,మార్చి11 :** కేవలం 2 ఏళ్ల వ్యవధిలో కప్ గెలిచిన ఆనందం అంతా ఇంతా కాదు. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, బుమ్రా, ఇషాన్ కిషన్, శివమ్ దూబె, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, సిరాజ్‌లకు ఆ అవకాశం దక్కింది. 2024లో వెస్టిండీస్, అమెరికా వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భాగమైన వీళ్లందరూ.. 2026లో సొంతగడ్డపై మరోసారి కప్ అందుకొని మురిసిపోయారు. దక్షిణాఫ్రికాతో ఫైనల్లో సూర్యకుమార్ అద్భుతమైన క్యాచ్‌తో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. అదే సూర్య ఇప్పుడు భారత జట్టు కెప్టెన్‌గా జట్టుకు కప్ అందించాడు. బ్యాటర్‌గా పెద్ద ప్రభావం చూపకపోయినా.. కెప్టెన్‌గా అతడి ప్రణాళికలే జట్టును విజేతగా నిలిపాయి. లీగ్ దశలో అమెరికాపై జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు 49 బంతుల్లోనే 84 పరుగులు చేసి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. ఇక బుమ్రా గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏముంది. 2024లో 8 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి జట్టు విజయంలో భాగమైన బుమ్రా.. ఈసారి సొంతగడ్డపై అదరగొట్టేశాడు. ఇంగ్లాండ్‌తో సెమీఫైనల్లో అతడు వేసిన స్పెల్‌ను వర్ణించేందుకు మాటల్లేవ్. ఈసారి టోర్నీలో 14 వికెట్లు పడగొట్టి ఉమ్మడి అత్యధిక వికెట్లు తీసిన వీరుడిగా నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ÷నైల్లో అద్భుతమైన బౌలింగ్‌తో అదరగొట్టాడు. ఔట్ ఆఫ్ ది బాక్స్ అనే మాటకు సంజు శాంసన్‌ను ఉదాహరణగా చెప్పొచ్చు. అసలు ఇతడు తుది జట్టులోకి రాడు అనుకుంటే.. రావడమే కాదు అద్భుతమైన ఇన్నింగ్స్‌లో అదరగొట్టాడు సంజు. ఆరంభంలో ఒకటి, రెండు అవకాశాలే దక్కినా వాటిల్లోను విఫలమైన అతడు.. కీలక సమయాల్లో ఛాన్స్‌ను 100 శాతం వాడుకున్నాడు. 2024లో భారత జట్టులో ఉన్నా తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన సంజు.. ఈసారి వెస్టిండీస్‌తో సూపర్-8 మ్యాచ్, ఇంగ్లాండ్‌తో సెమీస్, న్యూజిలాండ్‌తో ÷నైల్లో అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, శివమ్ దూబె ఆల్‌రౌండ్ ప్రదర్శనలతో సత్తా చాటారు. స్థిరంగా రాణించలేకపోయినా అవసరమైన ప్రతిసారీ వీళ్లిద్దరూ నిలబడ్డారు. దూబె మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు అండగా నిలిచాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో ÷నైల్లో (26 నాటౌట్), ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో (43)తో అతడు విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. ÷నైల్లో భారత్ తడబడిన వేళ అతడు పవర్ హిట్టింగ్‌తో స్కోరును 250కి తీసుకెళ్లాడు. పాండ్య, అక్షర్ సరైన సమయాల్లో స్ట్రైక్ చేస్తూ వికెట్లు తీశారు. మెరుపు ఫీల్డింగ్‌తో అదరగొట్టారు. ఇంగ్లాండ్‌తో సెమీస్‌లో మ్యాచ్ చేజారిపోతున్న సమయంలో అక్షర్ పట్టిన క్యాచ్‌ల గురించి ఎంత చెప్పినా తక్కువే. 2024 అనుభవంతో ఈ ముగ్గురూ రాణించారు. గత రెండు కప్పుల్లో సిరాజ్, కుల్‌దీప్ యాదవ్‌లకు దక్కింది తక్కువ అవకాశాలే కానీ.. ఛాన్స్ వచ్చిన ప్రతిసారీ నిరాశపరచలేదు. అమెరికాపై సిరాజ్... పాకిస్థాన్‌పై కుల్‌దీప్ ప్రభావవంతంగా బౌలింగ్ చేశారు.

# ఐపిఎల్ తొలి షెడ్యూల్ విడుదల

## 28న బెంగుళూరుతో తొలి మ్యాచ్

**ముంబై,మార్చి11:** క్రికెట్ అభిమానులు ఎప్పుడా అని ఎదురుచూస్తోన్న ఐపీఎల్ 2026 అధికారిక షెడ్యూల్ వచ్చేసింది. మార్చి 28 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. పలు రాష్ట్రాల్లో ఎన్నికల దృష్ట్యా షెడ్యూల్ విడుదల కాస్త ఆలస్యమైంది. కాగా ఎన్నడూ లేని విధంగా సరికొత్తగా ఈ సీజన్‌కు తెరలేవనుంది. ఈసారి రెండు దశల్లో ఈ టోర్నీని నిర్వహించనున్నారు. ప్రస్తుతానికి 20 మ్యాచ్‌లకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. ఏప్రిల్ 12 వరకు ఇవి కొనసాగనున్నాయి. తొలి మ్యాచులో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ తలపడనున్నాయి. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. 29న ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్; 30న రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్; 31న పంజాబ్ కింగ్స్, గుజరాత్




టైటాన్స్; ఏప్రిల్ 1న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, దిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తారని సమాచారం.




# ధోనీ ఈ సీజన్ అంతా ఆడుతాడు

**• సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ప్రకటన**

**చెన్నై,మార్చి11:** ఐపీఎల్ 2026 సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే స్టార్ ప్లేయర్లంతా సన్నద్ధ మవుతున్నారు. అయితే ఐపీఎల్ అనగానే అభిమానుల్లో మెదిలేది ఒక్కటే ప్రశ్న.. క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ బరిలోకి దిగుతాడా? లేదా? చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీపైనే ఈసారి కూడా అందరి దృష్టి ఉంది. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సీజన్‌లో ధోనీ ఆడనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. 'ఎంఎస్ ధోనీ ఈ సీజన్‌లోనూ ఆడతాడు.

అన్ని మ్యాచుల్లోనూ బరిలోకి దిగుతాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వినియోగిస్తారా? అంటే దాని గురించి నేనేం మాట్లాడలేను. అది క్రికెట్‌కు సంబంధించిన నిర్ణయం. స్టాఫ్ ఈ నిర్ణయం తీసుకుంటారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తీసుకునేది కాదు. బ్యాటర్‌గా ఆడతాడా? వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గానా? ఇంపాక్ట్ ప్లేయర్‌గానా? అనేది వారు డిసైడ్ చేస్తారు' అని స్పష్టం చేశారు. 'టీమిండియా వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గడం సంతోషంగా ఉంది. అందులో సీఎస్కే ప్లేయర్లు సంజు శాంసన్, శివమ్ దూబే అద్భుతంగా ఆడారు. వారి స్ఫూర్తితో ఐపీఎల్‌లో సీఎస్కే ఆటగాళ్లు ఉత్తమ ప్రదర్శన చేస్తారని భావిస్తున్నా. ఇక మా మ్యాచులన్నింటినీ చెన్నై వేదికగా ఆడతాం. తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో.. ఆటగాళ్ల ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. పూర్తి స్థాయి షెడ్యూల్ కోసం మేమూ వేచి చూస్తున్నాం' అని తెలిపారు.

# సీక్రెట్‌గా శివమ్ దూబే రైలు జర్నీ...



ముంబై: క్రికెటర్ శివమ్ దూబే సీక్రెట్‌గా రైలు ప్రయాణం చేశాడు. అహ్మదాబాద్‌లో టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన తర్వాత.. టీమిండియా క్రికెటర్ శివమ్ దూబే తన భార్య, పిల్లలతో కలిసి రైలులో ముంబైకి ప్రయాణించాడు. సోమవారం ముంబైకి వెళ్లాల్సిన అన్ని విమానాలు పూర్తిగా బుక్ కావడంతో.. రైలులో ప్రయాణం చేయాలని దూబేతో పాటు అతని భార్య అంజుమ్ నిర్ణయించారు. దీని కోసం ఓ స్నేహితుడి సహాయం కూడా వాళు తీసుకున్నారు.ఫ్లయిట్లు అన్నీ బుక్ కావడం వల్ల.. తెల్లవారుజామునే అహ్మదాబాద్ నుంచి ముంబైకి రైలులో వెళ్లాలని క్రికెటర్ డిసైడయ్యాడు. తలకు టోపీ, ముఖానికి మాస్క్, ఫుల్ స్లీవ్ టీషర్ట్ వేసుకుని.. రైలు ఎక్కాడు దూబే. రైలు కదిలేముందు వచ్చి అతను తన కోచ్‌లోకి వెళ్లాడు. ఆ తర్వాత అప్పర్ బర్త్‌లోకి ఎక్కి దుప్పటి కప్పి పడుకున్నాడు. సుమారు 8 గంటల పాటు రైలు జర్నీ చేసేందుకు దూబే ప్రిపేరయ్యాడు. కానీ టికెట్ చెకింగ్ కోసం టీటీఈ వచ్చినప్పుడు .. అక్కడ కొంత సేపు ఆందోళనకర వాతావరణం నెలకొన్నది.ప్రయాణికుల్లో క్రికెటర్ శివం దూబే ఉన్నారా అని ఆ టికెట్ చెకర్ గట్టిగా అరిచాడు. అయితే అక్కడే ఉన్న అతని భార్య అంజుమ్ జోక్యం చేసుకుని, లేదు లేదు.. అతను ఇక్కడెలా ఉంటాడని అనేసింది. ఆ మాటలు విన్న టీసీ అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఇక ట్రైన్ దిగే సమయంలో ముంబై పోలీసులు సహాయాన్ని కోరాడు దూబే.వాస్తవానికి శివమ్ దూబే ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతాడేమో అని పోలీసులు అనుకున్నారు, కానీ ట్రైన్ ద్వారా వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు కొంత ఆశ్చర్యానికి గురయ్యారు.

# ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకటన

**• బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా**

**న్యూఢిల్లీ,మార్చి11:** టీ20 ప్రపంచ కప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించింది. వరుసగా రెండోసారి కప్‌ను ముద్దాడిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ జాబితాను ప్రకటించింది. ఇందులో భారత బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా చాటారు. అభిషేక్ శర్మ తన స్థానాన్ని పదిలపర్చుకుని అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. కాగా టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శనలు చేసిన ఇషాన్ కిషన్ రెండోస్థానానికి దూసుకొచ్చాడు. టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఆరంభంలో ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. అతడి ప్రదర్శనతో టీ20 ర్యాంకింగ్స్‌లో అతడి స్థానాన్ని కోల్పోవచ్చునే చర్చ కూడా జరిగింది. ఎట్టకేలకు ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి అదరగొట్టాడు. దీంతో అతడి స్థానంలో పదిలం




అయింది. 875 పాయింట్లతో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు గత రెండేళ్లు జట్టులోనే లేని ఇషాన్ కిషన్.. దేశవాళీలో సత్తా చాటి తుది జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అద్భుత ప్రదర్శనలతో ఔరా అనిపించాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 871 పాయింట్లతో రెండోస్థానంలోకి దూసుకొచ్చాడు. 742 పాయింట్లతో తిలక్ వర్మ ఏడో స్థానంలో ఉండగా.. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(722) తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన స్థానాన్ని కోల్పోయాడు. పొట్టి ప్రపంచ కప్ టోర్నీలో వికెట్లు తీసినప్పటికీ ధారాళంగా పరుగులు సమర్పించుకున్న సంగతి తెలిసిందే. దీంతో అఎ÷-గానిస్తాన్ బౌలర్ రషీద్ ఖాన్ 753 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. కాగా వరుణ్ చక్రవర్తి 740 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయాడు. స్టార్ పేసర్ బుమ్రా 702 పాయింట్లతో ఆరో స్థానానికి ఎగబాకాడు. ఐసీసీ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో తొలి స్థానంలో సికందర్ రజా(328), రెండో స్థానంలో హార్దిక్ పాండ్య(299), మూడో స్థానంలో సయామ్ ఆయూబ్(275) ఉన్నారు. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్(201) తొమ్మిదో స్థానానికి ఎగబాకాడు.



## ప్రతి గాయం ఒక సంతకమే..

మంచు మనోజ్

నటుడు మంచు మనోజ్ తన రాబోయే చిత్రం 'డేవిడ్ రెడ్డి' కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. గత మూడు వారాలుగా జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ, తన పాత్రకు అవసరమైన ఫిజిక్‌ను సిద్ధం చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో తన పట్టుదల గురించి వివరిస్తూ ఆయన సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.

"మూడు వారాల క్రితం ఒక నిర్ణయం తీసుకున్నాను. ఇక సౌకర్యానికి తావు లేదు. సాకులు చెప్పడం లేదు. సోమవారం నుంచి మొదలుపెడదాం అనే ఆలోచన లేదు. మళ్లీ రియల్ స్టంట్స్ మోడ్‌లోకి వచ్చేశాను" అని మనోజ్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో రాశాడు. యాక్షన్ సినిమాల్లో నటించడం సాధ్యం కాదని, ప్రతి దెబ్బ, ప్రతి పతనం నిజంగానే ఉండాలని ఆయన పేర్కొన్నాడు. "శరీరమే మన నైపుణ్యం అయినప్పుడు, షార్ట్‌కట్‌లు ఆత్మద్రోహంతో సమానం. ప్రతి గాయం ఒక సంతకం" అని ఆయన వ్యాఖ్యానించాడు.

బాక్సింగ్ దిగ్గజం మహమ్మద్ అలీ మాటలను గుర్తుచేస్తూ "అసలైన పోరాటం లైట్ల వెలుగులో కాదు, జిమ్ లోనే! ఎవరూ చూడని జిమ్‌లోనే గెలుస్తాం లేదా ఓడిపోతాం" అని మనోజ్ పేర్కొన్నాడు. ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని, కానీ 21 రోజుల క్రితం ఉన్న మనిషిని ఇప్పుడు కాదని, ప్రస్తుతానికి ఇది చాలని ఆయన తెలిపాడు.హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో 'డేవిడ్ రెడ్డి' ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ చిత్రంలో ఉక్రెయిన్ నటి మరియా రియాబోషప్కా హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

## టాలీవుడ్ లో పెళ్లి పీటలు ఎక్కబోతున్న మరో జంట?

### కాలభైరవ, కావ్య కళ్యాణ్ రామ్ పెళ్లి చేసుకోబోతున్నట్టు ఫిలిం నగర్ టాక్

### ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ప్రేమ వివాహం



టాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు కీరవాణి కుటుంబంలో త్వరలోనే శుభకార్యం జరగబోతుందనే వార్త ఇప్పుడు ఫిలిం నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కీరవాణి కుమారుడు, తన గాత్రంతోనూ, సంగీతంతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కాలభైరవ త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నట్లు సమాచారం. అయితే, ఆయన పెళ్లాడబోయే అమ్మాయి మరెవరో కాదు... టాలీవుడ్ యువ నటి కావ్య కళ్యాణ్ రామ్ అని తెలుస్తోంది.వీరిద్దరి మధ్య కొంతకాలంగా సాగుతున్న పరిచయం కాస్తా ప్రేమగా మారిందని, ఇప్పుడు ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో పెళ్లి పీటలు ఎక్కేందుకు సిద్ధమైనట్లు ఫిలిం నగర్ టాక్. కాలభైరవ 'కార్తికేయ 2' వంటి చిత్రాలతో మ్యూజిక్ డైరెక్టర్‌గా తన సత్తా చాటగా, కావ్య కళ్యాణ్ రామ్ చైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టి 'మసూద', 'బలగం' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాలతో హీరోయిన్‌గా మంచి క్రేజ్ సంపాదించుకుంది. ప్రస్తుతం రెండు కుటుంబాల్లో వివాహ వేడుకలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, ముహూర్తాలు ఖరారైన తర్వాత సోషల్ మీడియా వేదికగా అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సన్నిహిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. మెగా, అక్కినేని కుటుంబాల వివాహ వేడుకల సందడి తర్వాత, ఇప్పుడు కీరవాణి ఇంట జరగబోయే ఈ వేడుకపై సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

## 'కపుల్ ఫ్రెండ్లీ'.. ఓటీటీలోకి



యువ హీరో సంతోష్ శోభన్, మాజీ మిస్ ఇండియా మానస వారణాసి జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'కపుల్ ఫ్రెండ్లీ' ఓటీటీ ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ప్రేమికుల రోజు కానుకగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మార్చి 13 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ భాషలోనూ ఈ సినిమా అందుబాటులో ఉండనుంది.అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్, నగరాల్లో ఉద్యోగాల కోసం కష్టపడుతున్న యువతరం జీవితాలను, వారి మధ్య చిగురించే ప్రేమను సహజంగా ఆవిష్కరించింది. థియేటర్లలో యువతను బాగా ఆకట్టుకున్న ఈ సినిమా కథాంశం ఆసక్తికరంగా సాగుతుంది.నేటితరం యువత ఎదుర్కొంటున్న కెరీర్ సమస్యలు, ప్రేమ, సహజీవనం వంటి అంశాల చుట్టూ అల్లుకున్న కథ ఇది. చెన్నైలో ఇంటీరియర్ డిజైనర్‌గా స్థిరపడాలనుకునే శివ (సంతోష్ శోభన్), ఐటీ ఉద్యోగం కోసం ప్రయత్నించే మిత్ర (మానస వారణాసి) తమ లక్ష్యాల కోసం పోరాడుతుంటారు. అవకాశాలు రాక ఇబ్బంది పడుతున్న సమయంలో వీరిద్దరూ కలుస్తారు.ఒకే రకమైన లక్ష్యాలు, సమస్యలతో సతమతమవుతున్న శివ, మిత్ర అనుకోని పరిస్థితుల్లో ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సి వస్తుంది. పెళ్లి కాకుండానే వారి మధ్య మొదలైన ఈ సహజీవనం ఎలాంటి మలుపులు తీసుకుంది? వారిద్దరి మధ్య ప్రేమ ఎలా పుట్టింది? ఉద్యోగాల వేటలో వారు పడిన కష్టాలు ఫలించాయా? చివరికి వారి ప్రేమకథ సుఖాంతం అయిందా లేదా? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమా సాగుతుంది

## స్కూటీపై అదిరిపోయే స్టిల్స్..

## కొత్త లుక్ లో ఆకట్టుకుంటున్న కళ్యాణి ప్రియదర్శన్!



: మలయాళ ముద్దుగుమ్మ కళ్యాణి ప్రియదర్శన్ అంటేనే ఒక పక్కింటి అమ్మాయిలాంటి ఫీలింగ్. కానీ, తాజాగా 'ట్రావెల్ లీజర్ ఆసియా' మ్యాగజైన్ కోసం ఆమె చేసిన ఫొటోషూట్ చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే! ముఖ్యంగా స్కూటీపై ఆమె ఇచ్చిన అదిరిపోయే స్టిల్స్, ఆ కళ్ళల్లో మెరిసే ఆత్మవిశ్వాసం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. మోడ్రన్ లుక్‌లోనూ క్లాసిక్ టచ్ ఇస్తూ, అటు గ్లామర్ ఇటు సింప్లిసిటీని కలగలిపి కళ్యాణి కొత్త ట్రెండ్ సెట్ చేస్తోంది. ఆ వివరాలు చూద్దాం.. చీసాధారణంగా హీరోయిన్లంటే కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం అనుకుంటారు. కానీ కళ్యాణి ప్రియదర్శన్ ఆ ఆలోచనను మార్చేసింది. ఆమె నటించిన 'లోకా చాప్టర్ 1: చంద్ర' సినిమాతో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇక ఫిమేల్ సూపర్ హీరో కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ మూవీలో కళ్యాణి నటనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న సినిమాలకు కూడా మంచి వసూళ్లు వస్తాయని ఈ సినిమా నిరూపించింది. ఈ క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే దీనికి సీక్వెల్ రాబోతోందని, అందులో కూడా తానే నటించబోతున్నానని కళ్యాణి స్వయంగా ప్రకటించి ఫ్యాన్స్‌లో జోష్ నింపింది

ఇక తాజాగా బయటకు వచ్చిన ఫోటోల విషయానికొస్తే.. కళ్యాణి అసలు సిసలు 'ట్రావెల్ గోల్స్' ఇస్తోంది. ఎర్రటి స్కూటీపై కూర్చుని ఆమె ఇచ్చిన స్టిల్స్ చూస్తుంటే, ఏదో అందమైన పర్యాటక ప్రాంతంలో విహరిస్తున్న అనుభూతి కలుగుతుంది. సాఫ్ట్ మేకప్, గాలికి ఎగిరే అలల వంటి జుట్టు, మరియు ఆమె చిరునవ్వు ఫొటోలకు ప్రాణం పోశాయి. ఇక ఈ షూట్‌లో ఆమె కేవలం గ్లామరస్‌గానే కాదు, చాలా పవర్‌ఫుల్‌గా కూడా కనిపిస్తోంది. అందుకే ఈ లుక్ చూసిన నెటిజన్లు "చంద్ర ఈజ్ బ్యాక్" అంటూ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఆమె ఫ్యాషన్ సెన్స్ చాలా సహజంగా ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఙాశ్రీంశీ =ఝు౦ - దురంధర్-2 నేర్పిస్తున్న పాఠం కళ్యాణి ప్రియదర్శన్ అంటే కేవలం అందం మాత్రమే కాదు, బలమైన క్యారెక్టర్లు చేయగల సత్తా ఉన్న నటి అని మరోసారి అర్థమవుతోంది. సినిమాల్లో సూపర్ ఉమెన్‌గా అలరిస్తూనే, బయట ఇలాంటి ట్రెండీ ఫొటోషూట్స్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మరి లోకా చాప్టర్ 2లో ఆమె ఎలాంటి విన్యాసాలు చేయబోతుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ గ్రేస్, ఈ కాన్ఫిడెన్స్ ఇలాగే కొనసాగాలని కోరుకుందాం.



## మార్షల్ ఆర్ట్స్‌తో అదరగొడుతున్న శ్రీయా రెడ్డి!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంటుంది. ముఖ్యంగా నాన్‌చాక్‌తో ఆయన చేసే విన్యాసాలకు అభిమానులు ఫిదా అవుతారు. అయితే, ఇప్పుడు ఆయన నటించిన 'ఓజీ' చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటి శ్రీయా రెడ్డి తన యుద్ధ విద్యల నైపుణ్యంతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఆమె ప్రాక్టీస్ చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఆమెను 'ఫీమేల్ ఓజీ' అంటూ ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.ఒక పాత్ర కోసం ఎంతైనా కష్టపడే తత్వం శ్రీయా రెడ్డి సొంతం. కేవలం నటనకే పరిమితం కాకుండా అత్యంత కఠినమైన ప్రాచీన యుద్ధ విద్య కలరిపయట్టులో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ విద్యలో అత్యంత ప్రమాదకరమైన ఆయుధంగా భావించే 'ఉరిమి'ని అలవోకగా తిప్పుతూ ఆమె చేస్తున్న విన్యాసాలు చూసి అందరూ అబ్బురపడుతున్నారు. ఆమె వేగం, ఏకాగ్రత చూస్తుంటే నిజంగానే ఓ యుద్ధ వీరనారిలా కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఈ క్రమంలోనే ఆమె అంకితభావం, నటన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌ను సైతం ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలుస్తోంది. షూటింగ్ సమయంలో శ్రీయా రెడ్డి పనితీరును గమనించిన పవన్, ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారని సమాచారం. భవిష్యత్తులో మరోసారి కలిసి పనిచేయాలని ఉందని ఆయన చెప్పినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సాధారణంగా తన సహనటుల గురించి పవన్ బహిరంగంగా మెచ్చుకోవడం చాలా అరుదని, అలాంటిది శ్రీయా రెడ్డిని ప్రశంసించడం ఆమె ప్రతిభకు నిదర్శనమని అభిమానులు అంటున్నారు.



## మహేశ్ ఫ్యాన్స్‌కు సారీ చెప్పిన దర్శకుడు హరీశ్ శంకర్..



ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్, సూపర్ స్టార్ మహేశ్ బాబు అభిమానులకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా ప్రచార కార్యక్రమాల సందర్భంగా సోషల్ మీడియాలో తాను చేసిన ఒక వ్యాఖ్య వివాదాస్పదం కావడంతో ఆయన స్పందించి వివరణ ఇచ్చారు.వివరాల్లోకి వెళితే... పవన్ కల్యాణ్ అభిమాని ఒకరు 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం మహేశ్ బాబు సినిమా రికార్డులను బద్దలు కొట్టాలని ఆశిస్తూ ఎక్స్ (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. ఆ పోస్టుకు హరీశ్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేశ్ ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హరీశ్ శంకర్‌ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు.ఈ వివాదంపై హరీశ్ శంకర్ వెంటనే స్పందించారు. సినిమా షూటింగ్, సెన్సార్ పనుల హడావుడిలో ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవలేదని, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని తెలిపారు. తనకు మహేశ్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన 'పోకిరి' సినిమాను ఎంతగానో ప్రశంసించిన విషయాన్ని గుర్తుచేశారు.రాజమౌళి-మహేశ్ బాబు కాంబినేషన్‌లో రాబోయే సినిమా భారీ రికార్డులు సృష్టించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో కావాలని వివాదాలు సృష్టించే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com